APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | గురువారం | 12-12-2024 | సంపుటి : 15 | సంచిక : 154 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



పంజాగుట్ట జలసౌధ లో ఇరిగేషన్ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో ఇరిగేషన్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి,ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్యేలు.

- నీలగిరివార్త, హైదరాబాద్.



## విలేకరులు కావలెను!


ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ నిజాలను నిర్భయంగా చెబుతున్న 'నీలగిరివార్త' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో విలేకరులు కావలెను. ఆసక్తి ఉన్న వారు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

- ఎడిటర్, నీలగిరివార్త.

# విగ్రహాలపై ఉన్న ధ్యాస విద్యార్థుల మీద లేదా?

- సీఎం రేవంత్ రెడ్డికి మాజీమంత్రి హరీశ్ రావు సూటి ప్రశ్న

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
విగ్రహాలమీదఉన్న ధ్యాస విద్యార్థుల మీద లేదా?అని సీఎంరేవంత్ రెడ్డిని మాజీమంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే టి హరీశ్ రావు ప్రశ్నించారు. ఢిల్లీ పెద్దలను ప్రసన్నం చేసుకోవడం పై ఉన్న ధ్యాస, పిల్లల భవిష్యత్తుపై లేదా?అనిమంగళవారం ఒక ప్రకటన లో అడిగారు. రాష్ట్రవ్యాప్తంగా కాదు,కనీసం స్వంత జిల్లా ప్రభుత్వపా-



ఠశాలలు, గురుకులాలను సైతం పట్టించుకోని నిర్లక్ష్యపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్లు జరిగి విద్యార్థులు ఆస్పత్రుల పాలవుతుంటే ప్రభుత్వం ఏం చేస్తున్నట్టు?అని ఆయన ప్రశ్నించారు.పది రోజులు కాకముందే వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన బాలికల హాస్టల్లో ఫుడ్ పాయిజన్ జరిగి 15 మంది ఆస్పత్రి పాలైన దుస్థితి ఉందని తెలిపారు. సీఎం సొంత జిల్లాలోనే పరిస్థితి ఇలా ఉంటే, రాష్ట్ర వ్యాప్తంగా ఇంకెంత దారుణ పరిస్థితులు ఉన్నాయో? అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు. రాష్ట్రంలో వరుస ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నా, విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడక పోవడందుర్మార్గమని విమర్శించారు. విద్యార్థులకు కల్తీ ఆహారం పెడితే జైలుకు పంపిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలు నీటి మూటలయ్యా యని తెలిపారు. మాటలే తప్ప చేతలులేనిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్లక్ష్య తీరువల్ల ఇంకెంత మంది విద్యార్థులు ఆస్పత్రి పాలు కావాలనీ, ఇంకెందరు ప్రాణాలు కోల్పోవాలని అడిగారు.

# సివిల్స్ విజేతలకు సీఎం విషెస్

**నీలగిరివార్త - హైదరాబాద్ :**
తెలంగాణ నుంచి సివిల్ సర్వీసెస్ మెయిన్స్‌లో ఉత్తీర్ణత సాధించి ఇంటర్వ్యూకు ఎంపికైన అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం కింద ప్రజా ప్రభుత్వం లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన వారిలో 20 మంది అభ్యర్థులు ఎంపిక కావడం పట్ల ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. సింగరేణి సంస్థ సహకారంతో ప్రభుత్వం తెలంగాణ నుంచి ప్రిలిమ్స్‌లో ఉత్తీర్ణులై మెయిన్స్‌కు అర్హత సాధించిన వారిలో అర్హులైన 135 మందికి గత ఆగస్టు నెలలో రాజీవ్ సివిల్స్ అభయ హస్తం కింద ప్రోత్సాహకంగా ఒక్కొక్కరికీ లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. వారిలో 20 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూకి అర్హత సాధించారు. తెలంగాణ నుంచి ఎక్కువ మంది సివిల్స్ సాధించేలా తదుపరి దశల్లోనూ అభ్యర్థులు రాణించాలని కోరుతూ ముఖ్యమంత్రి శుభాభినందనలు తెలిపారు.








# రేవంత్ ప్లాన్

# బీఆర్ఎస్ పసిగట్టిందా?

- షాక్‌లో సీఎం!
- బీఆర్ఎస్‌ను ఇరుకున పెట్టాలనే ప్లాన్ జస్ట్ మిస్
- అసెంబ్లీ సాక్షిగా ప్రతిపక్షాల నోరు మూసే ప్రయత్నం
- ప్రభుత్వమే తమను అసెంబ్లీకి రాకుండా అడ్డుకునే పథకం సక్సెస్

**చెన్నూరి అన్వేషి, బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
పార్టీలకైనా, వ్యక్తులకైనా విమర్శలు, ఆరోపణలు,నిందలు వందల సంఖ్య లో వస్తూనే ఉంటాయి. కానీ ఒకే ఒక లాజిక్ పాయింట్ వాటన్నింటిని పటాపంచలు చేసే బ్రహ్మాస్త్రం అవుతుంది. అలాంటి పవర్‌ఫుల్ అస్త్రాన్ని ప్లాన్ చేసుకున్నారట సీఎం రేవంత్ రెడ్డి. తెలంగాణ తల్లి విగ్రహ వివాదంపై అసెంబ్లీ సాక్షిగా ప్రతిపక్షాల నోరు మూయించేందుకు ఈ అస్త్రాన్ని సంధించాలనుకున్నారట. ముందే గ్రహించిన బీఆర్ఎస్ దీంతో రూట్ మార్చిందంట. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణపై కొన్నాళ్లుగా రాద్ధాంతం చేస్తున్న బీఆర్ఎస్‌కు అసెంబ్లీ వేదికగా దీటుగా సమాధానం చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి భావించారట. పదేళ్లు పవర్‌లో ఉండి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎందుకు అధికారికంగా ఏర్పాటు చేయలేదని కడిగిపారేయాలనుకున్నారని సమాచారం. విషయం ముందే గ్రహించి ప్రభుత్వమే తమను అసెంబ్లీకి రాకుండా అడ్డుకునేలా పథకం ప్రకారం తప్పించుకున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. భరతమాత, తెలుగు తల్లి, తెలంగాణ తల్లి ఈ విగ్రహరూపాలు భావోద్వేగాలకు ప్రతీకలు. మన సంస్కృతికి అద్దంపట్టే వేదికలు. ఐతే తెలంగాణలో మాకోతల్లి, మీకోతల్లి అన్నట్టు పరిస్థితి మారిపోయింది. బీఆర్ఎస్ హయాంలో ఉన్న తెలంగాణ తల్లి రూపాన్ని మార్చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం.తల్లి విగ్రహం మారడంతో రాష్ట్ర రాజకీయ శ్రేణుల్లో మాటల మంటలు చెలరేగుతున్న నేపథ్యం. అది మూమ్మాటికీ కాంగ్రెస్ తల్లి అంటూ ప్రతిపక్షాలు గగ్గోలుపెడుతున్నాయి. ప్రతిపక్షాల కామెంట్స్‌కు అసెంబ్లీ వేదికగా అదిరిపోయే సమాధానం ఇచ్చారు సీఎం రేవంత్ రెడ్డి. ఇప్పటి వరకు రాష్ట్రంలో అధికారికంగా గుర్తించిన తెలంగాణ తల్లి విగ్రహం లేదనే విషయాన్ని కుండబద్ధలు కొట్టారు. ఉద్యమం నాటి నుంచి బీఆర్ఎస్ రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహమే ప్రాచుర్యంలో ఉందని తేల్చిచెప్పారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణపై రాద్ధాంతం చేస్తున్న బీఆర్ఎస్‌కు అసెంబ్లీ సాక్షిగా షాక్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్లాన్ చేస్తే చివరి నిమిషంలో తప్పించుకున్నారనే చర్చ జరుగుతోంది.ఎవరి ప్లాన్ ఎలాఉన్నా సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు సభలో లేవనెత్తిన అంశాలపై బీఆర్ఎస్ ఆలోచనల్లో పడిందని తెలుస్తోంది. పదేళ్ల పాలనలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎందుకు అధికారికంగా ఏర్పాటు చేయలేకపోయామనే పునరాలోచనలో పడిపోయారట గులాబీ పెద్దలు ఇదే సమయంలో అసెంబ్లీ వేదికగా బీఆర్ఎస్‌ను ఇరుకున పెట్టాలనుకున్న సీఎం రేవంత్ రెడ్డి ప్లాన్ జస్ట్ మిస్ అయిందనే చర్చ జరుగుతుండటం విశేషం.






## రాజప్రాసాదం... రూ.వంద కోట్లపైనే

మోహన్ బాబు జల్ పల్లి ఇల్లు చుట్టూ పచ్చటి నేచర్ మధ్య ఉంది. డ్రోన్ షాట్ల ద్వారా చూస్తేనే రెండు స్విమ్మింగ్ పూల్స్ కనిపించాయి. రాజప్రసాదం లాంటి నిర్మాణం ఎటుచూసినా పచ్చదనంతో అలరారుతోంది. లోపల సైతం అద్భుతంగా ఉందీ నిర్మాణం. పైగా శంషాబాద్ ఇప్పుడు బాగా డిమాండ్ ఉన్న ప్రాంతం. మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు డేటా సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాయి. దీంతో మోహన్ బాబు జల్ పల్లి నివాసం రూ.100 కోట్లపైనే ఉంటుందని అంటున్నారు. మనోజ్ ఈ బంగ్లాను కోరంతుండడం, కానీ, అతడు భూమా మౌనికను వివాహం చేసుకోవడం నచ్చని మోహన్ బాబు, విష్ణు దూరం పెట్టడంతో అసలు సమస్య వచ్చింది. ఈ బంగ్లా తన కష్టార్జితంఅని నచ్చినవారికి ఇస్తానని మోహన్ బాబు అంటున్నారు.

# ఎక్కడుందీ జల్‌పల్లి?

- మోహన్ బాబుది రాజప్రాసాదమా!
- మోహన్‌బాబు కుమార్తె మంచు లక్ష్మి దీనిపై హోం టూర్
- తన తండ్రికి ఆరు పెద్ద ఇళ్లు ఉన్నాయని చెప్పిన లక్ష్మి
- అప్పట్లో పది లక్షలు చోరీ?
- మళ్లీ ఇప్పుడు వార్తల్లోకి!
- ఈ రాజప్రాసాదం రూ.వంద కోట్లపైనే?



**చెన్నూరి అన్వేషి, బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
జల్‌పల్లి, జల్‌పల్లి, జల్‌పల్లి.. మూడు, నాలుగు రోజుల నుంచి మీడియాలో ఒకటే హడావుడి. కారణం. సీనియర్ నటుడు మంచు మోహన్ బాబు కుటుంబంలో విభేదాలు. ఈ ఇంటిలో వాటా కోరంతూనే మోహన్ బాబుకు, ఆయన చిన్న కుమారుడు మనోజ్ కూ విభేదాలు వచ్చాయంటారు. దీంతో అసలు ఏమిటీ జల్‌పల్లి నివాసం? అని ప్రజల్లో విపరీతమైన ఆసక్తి ఏర్పడింది.



### అప్పట్లో పది లక్షలు చోరీ?

ఈ ఏడాది సెప్టెంబరులో మోహన్ బాబుకు చెందిన జల్ పల్లిలోని నివాసంలో భారీ చోరీ జరిగింది. నగదు, విలువైన బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు తెలుస్తోంది. నాయక్ అనే పనిమనిషి రూ.10 లక్షలు, బంగారు ఆభరణాలతో పారిపోయాడని మోహన్ బాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు గంటల వ్యవధి లోనే కేసును చేధించారు. నాయక్ ను తిరుపతిలో అదుపులోకి తీసుకున్నారు.

### మళ్లీ ఇప్పుడు వార్తల్లోకి..

మోహన్ బాబు ఫ్యామిలీ వివాదంతో జల్ పల్లి ఎక్కడ ఉంది? అని అందరూ సెర్చింగ్ మొదలు పెట్టారు. వాస్తవానికి ఇది హైదరాబాద్ శివారు. బెంగళూరు హైవేకు దగ్గరగా శంషాబాద్ శివారులో ఉంది. అంతర్జాతీయ విమానాశ్రయం ఉన్న శంషాబాద్ పరిసరాల్లోనే మోహన్ బాబు ఈ భారీ భవనాన్ని నిర్మించుకున్నారు. హైదరాబాద్ రణగొణ ధ్వనులకు దూరంగా మోహన్ బాబు కుటుంబం అంతా ఇక్కడ ఉంటున్నారు. ఆ మధ్య మోహన్ బాబు కుమార్తె మంచు లక్ష్మి దీనిపై హోం టూర్ కూడా చేశారు. తన తండ్రికి ఆరు పెద్ద ఇళ్లు ఉన్నాయని ఆమె చెప్పారు.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు గురువారం 12-12-2024





## మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత హెూమియో మెడికల్ క్యాంప్

**ఎమ్మెల్యే చేతులు మీదుగా మందులు పంపిణీ**





ఎమ్మిగనూరు నీలగిరి వార్త (11 డిసెంబర్)

ఎమ్మిగనూరులో పట్టణంలో పాత మున్సిపల్ కార్యాలయంలో వెల్నెస్ హెూమియో క్లినిక్ విద్య సేవ రత్న అవార్డు గ్రహీత డాక్టర్ అరుణ్ కందువరం, ఫౌండర్ %డ%డైరెక్టర్ జి బి. ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి చేతులు మీదుగా 180 మంది పారిశుధ్య కార్మికులకు ఉచిత హెూమియో మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ పారిశుధ్య కార్మికుల అరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని, వారు ఆరోగ్యాంగా ఉంటే పట్టణం పరిశుభ్రంగా ఉంటుందని, వారి సేవలను గుర్తించి, వారు ఆరోగ్యంగా ఉ ఒడేందుకు వెల్నెస్ హెూమియో క్లినిక్స్ ఇంటర్నేషనల్, హార్వర్డ్ ఇంటర్నేషనల్ మేద్వర్సిటీ సి ఈ ఓ డాక్టర్ కుందవరం ఉచిత హెూమియో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమన్నారు. త్వరలోనే ఎమ్మిగనూరు పట్టణ ప్రజలు కొరకు ఏర్పాటు చేసే కార్యక్రమం లో వెల్నెస్ హెూమియో క్లినిక్స్ సి ఈ ఓ డాక్టర్ కుందవరం సేవలను ఉ పయోగించు కుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, సామాజిక వేత్త, మల్లెల గ్రూప్స్ అధినేత డాక్టర్ మల్లెల ఆలఫ్రెడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యవసాయ అధికారి జవహర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది





పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 11.

పెద్దదోర్నాల మండలం, అయిన ముక్కుల, అసనాబాద్ గ్రామాలలో మండల వ్యవసాయ వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ గ్రామాలలో రైతులు సాగుచేసిన కంది, మినుము, జొన్న పంటలనుసందర్శించి, కంది పంటలో మారుకా మచ్చల పురుగు ను గుర్తించి తొలి దశలో క్లోరైపి రి పోస్ 2.5. ఎమ్. ఎల్.లేక డైమితో ఎట్ 2 ఎం.ఎల్. లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు.తరువాత దశలో నో వా ల్యూరాన్,1 ఎం.ఎల్. లేక విండో విండో లాక్స్ కార్బ 1 ఎంఎల్ లీడర్ నీటికి కలిపి అలాగే వేప గింజల కషాయము, లేక వేప నూనె 500 ఎ0.ల్ ఎకరా కు పిచికారి చేయాలని రైతులకు తెలియజేశారు. మినప పంటలో తామర పురుగు నివారణకు చిల్లి స్పెషల్ కషాయము ఉ పయోగాత్మకముగా ఏపీ సిఎన్ఎఫ్ సిబ్బంది రైతులకు తయారుచేసి చూపించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ చైతన్య కుమార్,వి ఏ ఏ శివ నాయక్, వి హెచ్ ఏ. బి.సుస్మిత.రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యముతో మృతి చెందిన దావీదు కుటుంబానికి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం

**సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్షావలి**



పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 11.

ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం, చింత అగ్రహారం గ్రామానికి చెందిన ఎనబేర. దావీదు గత రాత్రి అనారోగ్యముతో మృతి చెందాడు. మృతుని కుటుంబానికి పెద్ద దోర్నాల సేఫ్టీ డ్రైవర్ యూనియన్ అధ్యక్షుడు షేక్షావలి, యూనియన్ సభ్యుల తో కలసి దావీదు పార్థివ దేహానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు.. అనంతరము అంత్యక్రియల నిమిత్తము సేఫ్టీ డైవర్స్ యూనియన్ తరపున 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద దోర్నాల సేఫ్టీ డైవర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్షావలి,దాసు, శివ నాయక్,విజయ్,శివ,బట్టు. లక్ష్మీనారాయణ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతను నట్టేటా ముంచిన కూటమి ప్రభుత్వం

**13న కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం**

**పోస్టర్లు విడుదల చేసిన ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ సిపి ఇంచార్జ్ బుట్టా రేణుక**





ఎమ్మిగనూరు నీలగిరి వార్త (11 డిసెంబర్)

ఎమ్మిగనూరు పట్టణంలో శిల్పా ఎస్టేట్ నందు గల పార్టీ కార్యాలయంలో వైయస్ఆర్ పార్టీ అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ సిపి ఇంచార్జ్ బుట్టా రేణుక అన్నదాతను నట్టేటా ముంచిన కూటమి" ప్రభుత్వంపై రైతులతో కలసి రాష్ట్ర వ్యాప్తంగా వైయస్ఆర్ సీపీ కలెక్టర్ల కార్యాలయాల ముందు తలపెట్టిన నిరసన కార్యక్రమం యొక్క పోస్టర్లను విడుదల చేశారు.

మీడియా సమావేశంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ సిపి ఇంచార్జ్ బుట్టా రేణుక మాట్లాడుతూ అన్నదాతా సుఖీభవ అంటూ ఏడాదికి రూ.20వేలు ఇస్తామంటూ రైతులతో ఓట్లేయించుకుని వారిని దగాచేసి పచ్చి మోసం చేసిందని ఖరీఫ్ ముగిసింది, రబీ వచ్చింది అయినా అన్నదాత సుఖీభవ పెట్టుబడి సహాయం అందక రైతులు గగ్గోలు పెడుతున్న బడ్జెట్లో రూ.10,700 కోట్లు పెట్టాల్సి ఉండగా దాని ప్రస్తావనే లేదని.

జగనన్న హయాంలో ఏటా క్రమం తప్పకుండా డా" వైయస్సార్ రైతు భరోసా కింద మేనిఫెస్టోలోహామీడాది రూ.12,500 పెట్టింది కాని మరో వేయి పెంచిహాఏడాదికి రూ.13,500 చెప్పిన దానికంటే మిన్నగాహాఐదేళ్లలో 53.52లక్షల మందికి రూ.34,288 కోట్ల పెట్టుబడి సహాయం ఇచ్చి గొప్పగా జగనన్న అమలు చేశారని జగన్ హయాంలో 75 కేజీల బస్తా కనీస మద్దతు ధర రూ.1725లు కాని బాబు పాలనలో రూ.1300ల లోపే రూ.400ల మేర నష్టపోతున్న రైతులు, ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో దళారీల సిండికేట్గా మారి రైతులను దోచుకుంటున్నారు.ఫోన్లో హాయ్ మెసేజ్ పెడితే చాలన్న మంత్రి రైతులు వేలసార్లు హాయ్లు చెప్పినా కరుణించేవారు కనిపించడంలేదని అకాల వర్షాల సమయంలోనూ రైతుల పంటను కాపాడేందుకు కనిపించని చర్యలు అనేక ప్రాంతాల్లో నీట మునిగిన ధాన్యం, రంగు మారిన ఈ ధాన్యం కొనుగోలు పట్టించుకోని ప్రభుత్వం నెపాన్ని దగువ స్థాయి ఉద్యోగులపై వేసి తప్పించుకునే ప్రయత్నంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం. వైయస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ఈ- క్రాప్ ద్వారా శాస్త్రీయంగా పంటల సాగు లెక్కలు రైతుల కల్లాల నుంచి ధాన్యం మిల్లుకు చేరే వరకు అధికారులు పర్యవేక్షణ రైతుల నుంచి శాంపిళ్ళ సేకరణ,గన్నీబ్యాగులు,రవాణా వాహనాలు అందుబాటులో ఆర్బీకేల ద్వారా ధాన్యం కొనుగోలు ఎక్కడా దళారీలు లేని వ్యవస్థను వైయస్సార్సీపీ ప్రభుత్వం అమలు చేసి టీడీపీ ప్రభుత్వం దిగిపోతూ రైతులకు రూ.960 కోట్లు దాన్యం బకాయిలు తీర్చిన వైయస్సార్సీపీ ప్రభుత్వం విజయవంతంగా అమలవుతున్న నేడు ఉచిత పంటల బీమా పథకాన్ని ఎత్తేసి అన్నిరకాలుగా రైతును దెబ్బతీస్తున్న చంద్రబాబు కూటమి ప్రభాత్వం. తద్వారా రైతులపై అదనపు భారం,బీమా కావాలంటే డబ్బు కట్టాల్సిందే విపత్తులు వచ్చినా, అకాల వర్షాలు వచ్చినా రైతులు నష్టపోవాల్సిందే.

రైతులపై పైసా భారం పడకుండా 2019-24 మధ్య వైయస్సార్ ఉచిత పంట బీమా ఏ సీజన్లో పంట నష్టం జరిగితే అదే సీజన్ ముగిసేలోపే రైతుల ఖాతాల్లో జమ గడచిన ఐదేళ్లలో 5.42 కోట్ల ఎకరాలకు, 2.04 కోట్ల మందికి బీమా కవరేజీ 54.55 లక్షల మంది రైతులకు రూ.7,802.08 కోట్ల బీమా పరిహారం.జగనన్న హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా 10,778 ఆర్బీకేల ద్వారా రైతుల వద్దకే ప్రభుత్వ యంత్రాంగం రైతు సేవలకు కేరాఫ్గా నిలిచిన ఆర్బీకేలు అలాంటి గొప్ప వ్యవస్థల నేడు పథకం ప్రకారం నిర్వీర్యం చేసిన చంద్రబాబు కూటమి ప్రభుత్వం. 2014లో కూడా చంద్రబాబు బేషరతుగా పంట రుణ మాఫీ చేస్తానంటూ కుర్చీకోసం హామీలు ఇచ్చి అధికారం దక్కాక రైతులకు మోసం చేశారు మోసాలు చెయ్యడం చంద్రబాబు కొత్తేమి కాదని అది ఆయన నైజమని కూటమి ప్రభుత్వం వెంటనే ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చెయ్యాలని,రంగుమారిన ధన్యాన్ని ఆర్బికెల ద్వారా కొనుగోకు చేసి మద్దత్తు ధరలను అందించి రైతులను ఆదుకోవాలని,ఉచిత పంట భీమా ను అమలు చేసి రైతులపై భారం పడకుండా రైతులని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నది అని ఆమె తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వై రుద్ర గౌడ్ ,బిఆర్ బసిరెడ్డి ,నజీర్ అహమ్మద్ ,సునీల్ కుమార్ ,నాగెషప్ప , కేశన్న ,బందే నావజ్ ,కృష్ణ రెడ్డి ,గడ్డం నారాయణ రెడ్డి ,ప్రమోద్ రెడ్డి ,యు కె రాజశేఖర్ ,శివప్ప గౌడ్ ,కోటేకల్ లక్ష్మన్న ,ఎమ్మిగనూరు పట్టణ మండల, నం దవరం మండల,గొనెగండ్ల మండలాల ఎంపిపిలు, జట్పి టీసీలు, కౌన్సలర్లు, సర్పంచులు, వార్డు ఇంచార్జులు, ఎం పిటీసీలు, సచివాలయ కన్వీనర్లు,గృహ సారధులు, పార్టీ అను బంధ విభాగాల కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ తగాదాలు లేకుండా చేయడమే రెవిన్యూ సదస్సులు

- 7 వేల ఎకరాలు విస్తీర్ణం కలిగిన పెద్ద ఊరు కడిమెట్ల గ్రామం
- పాస్ పుస్తకాలకు జగన్ ఫోటో పెట్టుకోవాలని చూశాడు, రాష్ట్ర ప్రజలు ఒక బటన్ నొక్కి ఇంటికీ పంపారు
- ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా అమలు చేస్తాలి
- బీవీ మోహన్ రెడ్డి నగర్ ను ఏర్పాటు చేసి 3 సెంట్ల స్థలాన్ని అందిస్తా
- కడిమెట్ల గ్రామంలో రెవిన్యూ సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి





ఎమ్మిగనూరు నీలగిరి వార్త (11 డిసెంబర్ )

భూ సమస్యల పరిష్కారం కోసం సీఎం చంద్రబాబు నాయుడు రెవిన్యూ సదస్సు ఏర్పాటు చేసిన భూ తగాదాలు లేకుండా చూస్తున్నారని, ఏ సమస్య ఉన్న శాశ్వతంగా పరిష్కారం చూపడానికే రెవిన్యూ సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశం అని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి అన్నారు. ఎమ్మిగనూరు మండలం కడిమెట్ల గ్రామంలో రెవిన్యూ సదస్సు కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ గత 5 ఏళ్లు మాజీ సీఎం జగన్ ముద్దులు పెట్టి గుద్దులు గుద్దారని, 151 సీట్లు నుంచి 11 సీట్లుకు ప్రజలు దింపారన్నారు. గెలిచిన 6 నెలల్లోనే ప్రజల ముందుకు వచ్చాము, గత వైసీపీ ఎమ్మెల్యేలు, అధికారులు ప్రజల ముందుకు వచ్చిన దాఖలాలు లేవన్నారు. మీ దగ్గరకు వచ్చి మీ సమస్యలు తెలుకొని ఆ సమస్యను 40 రోజుల్లో పరిష్కరించే మంచి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. ఈ రెవిన్యూ సదస్సు ద్వారా గ్రామంలో ఎంత భూమి ఉందో వివరాలు చెప్పకపోతే ప్రజలకు తెలిసేది కాదన్నారు. 7 వేల ఎకరాలు విస్తీర్ణం కలిగిన పెద్ద ఊరు కడిమెట్ల గ్రామం అని, ఇందులో 2 వేల ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని తెలిపారు. కడిమెట్ల గ్రామానికి తాగడానికి స్వేచ్ఛమైన నీరు అందిస్తామని, ఇంటి పట్టాలు అందిస్తామని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో నా తండ్రి బీవీ. మోహన్ రెడ్డి నగర్ ను ఏర్పాటు చేసిన ప్రతి గ్రామంలో 3 సెంట్ల స్థలాన్ని ఇచ్చే కార్యక్రమాన్ని శ్రీకారం చూడుతామన్నారు. తాత, మూతతాలు సంపాదించిన ఆస్తిని గత ప్రభుత్వం బొమ్మలు వేయాలని చూసింది, ఈ రాష్ట్రానికి ఎంతో మంది గొప్ప ముఖ్యమంత్రులు అయ్యారు. వారి ఫోటో లు కాకుండా జగన్ ఫోటో పెట్టుకోవాలని చూశాడు, రాష్ట్ర ప్రజలు ఒక బటన్ నొక్కి ఇంటికి పంపారన్నారు. ప్రతి ఒక్కరూ రెవిన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి, తహసీల్దార్, స్పెషల్ ఆఫీస్, వీరుపక్షి రెడ్డి, చెన్న రెడ్డి, బాల్ రెడ్డి, మురళి కృష్ణ రెడ్డి, పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి, కరుణకర్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, జగదీష్, మాజీ మండల కన్వీనర్ మల్లికార్జున, మాజీ ఎంపీపీ శంకరయ్య, కేశన్న, సోమశ్వర రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ చర్చిలలో నిర్వహిస్తున్న సెమీ క్రిస్టమస్ వేడుకలు



పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 11.

ప్రకాశం జిల్లా,పెద్ద దోర్నాల మండలం,దోర్నాల మండల పరిధిలోని క్రిస్టియన్ పాస్టర్ మరియు ఇ వాంజలిస్ట్, వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 16న ఇండియన్ పెట్రోల్ పంప్ ఎదురుగా ఉన్న చర్చిలలో నిర్వహిస్తున్న సెమీ క్రిస్టమస్ వేడుకలకు, పెద్దదోర్నాల మండల సేఫ్టీ డైవర్స్ యూనియన్ అధ్యక్షుడు షేక్షావలి, పాస్టర్ బొప్పూరి. ప్రభుదాసు కు 15 వేల రూపాయల నగదును బహుమతిగా బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలోయూనియన్ ప్రెసిడెంట్ పాస్టర్ ప్రభుదాసు, సేఫ్టీ డైవర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్షావలి కీ ప్రత్యేకమైన కృతజ్ఞతలు( అభివందనాలు)తెలియజేశారు. సేఫ్టీ డైవర్స్ యూనియన్ తరపున సెమీ క్రిస్టమస్ వేడుకలకు నగదు బహుకరించినందుకు మండల పాస్టర్స్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దదోర్నాల మండలం సీనియర్ జర్నలిస్ట్ దర్శనం. పెద్ద ఎసయ్య,( డి.పి ).విజయ్, బట్టు. లక్ష్మీనారాయణ రెడ్డి, దాసు, ఆనందరావు, దగ్గుల. శివ కృష్ణారెడ్డి,సేఫ్టీ డైవర్స్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌కు ఘన సన్మానము

పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 11.

రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ ఎర్రగొండపాలెం నియోజకవర్గ బిజెపి కన్వీనర్ ఎనుముల. నాగేశ్వరరావు, పెద్ద దోర్నాల మండల బిజెపి అధ్యక్షుడు సురవరం. గండి వీరారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బొచ్చు. మల్లారెడ్డి,లు బుధవారము శాలువాలతో, పూలమాలలతో, ఘనంగా సన్మానించారు. ఎర్రగొండపాలెం కోలుకుల గ్రామములో శ్రీ హర హర సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమానికి, విశ్వహిందూ పరిషత్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎక్కలి రాఘువులు ఆధ్వర్యంలో జరిగిన భూమి పూజకు విచ్చేసిన, రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ, మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ ను దోర్నాల బజాపా మండల అధ్యక్షుడు సూరవరం. గండి వీరారెడ్డి, ఎర్రగొండపాలెం నియోజకవర్గం బిజెపి కన్వీనర్ ఎనుముల. నాగేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బొచ్చు.మల్లారెడ్డి, లు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ మున్సిపల్‌లో పని చేస్తున్న విద్యుత్ సిబ్బందికి రవాణా ఖర్చులు ఇవ్వాలి



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:డిసెంబర్ 11:
మెదక్ పట్టణంలోని మున్సి పాలిటీలో పని చేస్తున్న 32 వార్డులలో విద్యుత్ సిబ్బందికి చాలీచాలని వేతనాలతో మున్సిపల్ విద్యుత్ ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని సిబ్బందికి రవాణా ఖర్చులు ఇవ్వాలని మున్సిపల్ 29వ వార్డు కౌన్సిలర్ బొద్దుల రుక్మిణి ఒక్క ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ సమావేశంలో గత నెల మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఎలక్ట్రిషన్ మున్సిపల్ సిబ్బందికి రవాణా ఖర్చులు ఇవ్వాలని గతమున్సిపల్ సమావేశంలో తీర్మానం చేసినప్పటికీ ఇంతవరకు వారికి రవాణా చార్జీలు ఇవ్వలేదని తెలిపారు. మున్సిపల్ సిబ్బంది గత కొన్ని సంవత్సరాల నుండి సంతోష్, కిరణ్ గౌడ్,నర్సింలు,సంజీవ్, శ్రీనివాస్,శేఖర్,గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తు న్నారని వారికి రవాణా ఖర్చులు అరకొరగా ఇవ్వడంతో ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మున్సిపల్ లోని 32 వార్డులలో ప్రతి రోజు ఉదయం సాయంత్రం విధి లెట్స్ ప్రతి ఒక్క స్తంభానికి తిరిగి చూసుకోవడంతో పాటు సాయంత్రం వేళలో లైట్స్ ఆన్ ఆఫ్ చెక్ చేసుకోవాలని వృత్తి పరంగా పని భారం ఎక్కువ అవుతుందని ఆర్థిక ఇబ్బందులతో ఉండి కూడా మున్సిపల్ లో ఉద్యోగాలు చేస్తూ రవాణా చార్జీలు మున్సిపల్ అధికారులు ఇవ్వకపోవడంతో వారు బాధపడుతున్నారని అన్నారు.ఈ విషయంపై కృష్ణ మున్సిపల్ చైర్మన్ కు,కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు.ఈ చివరి మున్సిపల్ సమావేశంలో మరోసారి కౌన్సిల్ తీర్మానం చేసి వారికి రవాణా ఖర్చులు ఇప్పించా లని కోరారు.

## జర్నలిస్టులపై దాడికి నిరసనగా టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ధర్నా

### తక్షణమే మోహన్ బాబును అరెస్టు చేయాలని డిమాండ్



మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి
జర్నలిస్టులపై సినీనటుడు మోహన్ బాబు చేసిన దాడికి నిరసనగా మేడ్చల్ జిల్లా జర్నలిస్టులు ధర్నాకు దిగారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కాప్రా సర్కిల్ జర్నలిస్టులు నేరెడ్మెట్ లోని రాచకొండ పోలీసు కమిషనరేట్ కార్యాలయం ముందు ధర్నాకు దిగారు. మోహన్ బాబు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. మోహన్ బాబును వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సీపీ సుధీర్ బాబును కలిసి టివీ 9 రిపోర్టర్ రంజిత్, టివీ 5 రిపోర్టర్, ఇతర జర్నలిస్టులపై దాడికి పాల్పడిన మోహన్ బాబుపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఈసీఐఎల్ చౌరస్తాలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ మోహన్ బాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జర్నలిస్టులపై దాడులకు పాల్పడితే ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. ఈ సందర్భంగా మోతె వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడి చేయడం అమానుషమన్నారు. వెంటనే మోహన్ బాబు జర్నలిస్టులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మోహన్ బాబు పై కామారెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

హైదరాబాదులో టీవీ9 రిపోర్టర్ రంజిత్ పై సినీ నటుడు మోహన్ బాబు దాడిని నిరసిస్తూ కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌లో కామారెడ్డి పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి కి ఫిర్యాదు చేశారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్కల వేణు ఆధ్వర్యంలో ఫిర్యాదు చేసిన మోహన్ బాబుపై కఠినమైన చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేసిన కామారెడ్డి జిల్లా జర్నలిస్టులు. తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఇలియాస్,తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు బొక్కల వేణు జిల్లా కమిటీ సభ్యులు గోపాల్,రాము, వినోద్ నారాయణ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## కోర్టు ఆవరణం పరిశుభ్రం



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ టౌన్‌లో చౌటుప్పల్‌కు చెందిన రాకేష్, నవీన్, శివా రెడ్డి, రాజేందర్, సందీప్ రెడ్డి, శివా రెడ్డి అనే యువకులు న్యూసెన్స్ కు పాల్పడినందుకు దేవరకొండ పోలీసు వారు కేసు నమోదు చేసి దేవరకొండ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ పొట్ట చెన్నయ్య ముందు వారిని హాజరు పరచగా ఆరు వేల రూపాయలు జరిమానా విధిస్తూ, కమ్యూనిటీ సోషల్ సర్వీస్ క్రింద ఒక రోజు దేవరకొండ కోర్టు ఆవరణలో పరిశుభ్రం చేయించడం జరిగినది అని దేవరకొండ సిఐ ఎం. నర్సింహులు తెలుపనైనది.

## మోహన్ బాబుపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి

### టీయూడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు శంకర్ దయాళ్ చారి డిమాండ్

### మెదక్ కలెక్టరేట్ ముందు నిరసన



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:డిసెంబర్ 11:
మెదక్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో మీడియాపై జరిగిన ఘటనపై జిల్లా అదరపు కలెక్టర్ మంచు నగేష్ కు టియుడబ్ల్యూజే, (ఐజేయు) మెదక్ జిల్లా అధ్యక్షులు ఏ.శంకర్ దయాల్ చారి మెదక్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవరేజ్ కు వెళ్లిన ఈటీవీ,టీవీ9,టీవీ5 టీవీ ఛానళ్ల ప్రతినిధులపై దాడికి పాల్పడిన సీనియర్ సినీ నటుడు మంచు మోహన్ బాబుపై హత్యా యత్నం కేసు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలని టీయూడబ్ల్యూజే (ఐజెయూ) జిల్లా అధ్యక్షులు ఎ.శంకర్ దయాళ్ చారి డిమాండ్ డిమాండ్ చేశారు. బుధవారం మెదక్ కలెక్టరేట్ ముందు నిరసన తెలిపారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ నగేష్ కు వినతిపత్రం అందజేశారు.శంకర్ దయాళ్ చారి మాట్లాడుతూ మోహన్ బాబు విలనిజం జర్నలిస్తులపై నడవదన్నారు.గతంలో సినిమా నటి సాక్షి శివానంద్, సీనియర్ నటి జయంతిలపై మోహన్ బాబు చేసిన దాడులు, పెట్టిన హింసలు ఇప్పటికి అనేక మందికి గుర్తు వున్నాయన్నారు.ఒక సినిమా నటుడుగా,నిర్మాతగా,డైరెక్టర్ గా,పార్ట్ టైం రాజకీయ వేత్తగా,విద్యా సంస్థల నిర్వాహకుడిగా, రియల్ ఎస్టేట్ ఓనర్‌గా ఎన్ని పాత్రలు వేసినా తన క్రిమినల్ బుద్ధిని మోహన్ బాబు ఏనాడు వదిలి పెట్ట లేదని ధ్వజమెత్తారు. నిజాలను భరించే శక్తిలేక టీ.వీ.9 ప్రతినిధిపై నటుడు మోహన్ బాబు వీరావేశంగా దాడి చేయడం అర్థం అవుతుందన్నారు.మోహన్ బాబుపై హత్యా యత్నం కేసు నమోదు చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన తప్పదని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.సంతోష్ కుమార్,జిల్లాఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు నాగరాజు,ఐజెయూ మాజీ సభ్యులు ఫరూక్ హుస్సేన్, నాయకులు మురళీధర్ గుప్తా, శ్రీధర్,శ్రీనివాస్, గోవర్ధన్ రెడ్డి, అల్లాడి శేఖర్,శ్రీనివాస్,దుర్గేష్ ఆంజనేయులు, కృష్ణమూర్తి, హమీద్,శ్రీకాంత్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్‌ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం



### పాలకవర్గం..అధికారులు..రైతులు..వర్తకులు..హమాలీలు..అంతా కలిసి ఒక కుటుంబంలా పనిచేస్తాం..

### ఎంతో కాలం నుండి పెండింగ్ లో హమాలీలకు అందరికి గుర్తింపు లైసెన్సులు అందచేసిన పాలకవర్గం




అబ్దుల్లాపూర్ మెట్ నీలగిరి వార్త (డిసెంబర్ 11):
బాటసింగారం లోని గడ్డి అన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ కార్యాలయంలో బుధవారం మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన 2 వ పాలకవర్గం సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలకు ఆమోదం తెలపడం జరిగింది.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నదే పాలకవర్గ%శీ% ఉద్దేశమని అన్నారు.మార్కెట్ ని అందరి సహకారంతో అభివృద్ధి పదంలో నడిపిస్తామని అన్నారు. కొహెడ ప్రాంతంలో దాదాపు రూ. 2000 కోట్లతో నూతన సమీకృత మార్కెట్ చేపడతామని ప్రకటించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుకి పాలకవర్గం ధన్యవాదములు తెలియచేస్తూ తీర్మానం చేశారు. మార్కెట్ పరిధిలోకి వచ్చే రైతు బజార్లను,ఎన్టీఆర్ నగర్ మార్కెట్ లను ఎప్పటికప్పుడు తనిఖీ నిర్వహించి సమస్యలు లేకుండా చూస్తా మని అన్నారు.రైతుల సలహాలు సూచనలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ సి హెచ్ .బాస్కర చారి, డైరక్టర్లు జైపాల్ రెడ్డి ,మచ్చేందర్ రెడ్డి, అంజయ్య,మేకం లక్ష్మి, రఘుపతి రెడ్డి, గణేష్ నాయక్ నరసింహ, నవరాజ్,గోవర్ధన్ రెడ్డి, వెంకట్ గుప్తా, ఇబ్రహీంతో పాటు మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎల్ శ్రీనివాస్ ,ఇతర అధికారులు హర్షవర్ధన్, రాజ్ కుమార్, విజయ్, మురళి, పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను వేగవంతం చేయాలి

### రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.



నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి
బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి ముఖ్య కార్యదర్శి శాంత కుమారి, ప్రభుత్వ సలహాదారు వేమ నరేందర్ రెడ్డి లతో కలిసి ప్రజా పాలనలో వచ్చిన ఇండ్ల దరఖాస్తుల యాప్ అప్లోడ్ ప్రక్రియ, వసతి గృహాల్లోని వసతులు, గ్రూప్-2 పరీక్షల నిర్వహణ, వసతి గృహాల్లో డైట్ చార్జీల పెంపు అమలుపై జిల్లా కలెక్టర్లు, హౌసింగ్ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పలు సూచనలు, సలహాలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజపాలనలో ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో అప్లోడ్ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన వారికి అదేవిధంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన తెలిపారు.అధికారులు ప్రతి దరఖాస్తును క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్హులైన వారి వివరాలను అప్లోడ్ చేయాలని ఆయన సూచించారు. గ్రూప్-2 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి సంబందిత అధికారులకు సూచించారు. పరీక్షకు హాజరు అయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు ప్రభుత్వం డైట్ చార్జీల పెంచినందున డిసెంబర్ 14 న అన్ని కేంద్రాల్లో కొత్త మెనుతో భోజనాన్నిప్రారంభించాలనిమంత్రి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పరిగి తహసిల్దార్ కార్యాలయం నుండి గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శరత్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, కలెక్టరేట్ నుండి జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్ , అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు ఎక్కువ మొత్తంలో డబ్బులు చెల్లించాలి

### పాలకీడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు



నీలగిరి వార్త పాలకీడు
పాలకవీడు మండలంలోని జాన్ పహాడ్ గ్రామ సచివాలయంలో నేడు కృష్ణానది లిఫ్ట్ నిర్మాణంలో భూసేకరణలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం గురించి సంబంధిత రైతులతో హుజూర్నగర్ ఆర్డిఓ కే శ్రీనివాసులు సమావేశం నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు పాల్గొని రైతులకు ఎక్కువ మొత్తంలో నష్టపరిహారం ఇవ్వాలని ఆర్డిఓ కి విజ్ఞప్తి చేశారు అవసరమైతే నష్టపరిహారం పెంచే విషయమై రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కు విన్నవించి నష్టపరిహారం పెంచే విధంగా కృషి చేస్తామన్నారు ఇట్టి కార్యక్రమంలో పాలకవీడు ఎమ్మార్వో కమలాకర్,పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ పూట్ల వెంకటేశ్వర్లు రైతులు కూరపాటి కోటయ్య, కే పుల్లారావు, కే సైదయ్య, కే నాగేశ్వరరావు, నాగేల్ల సైదయ్య తదితరులు పాల్గొన్నారు.



## రాచకొండ కమిషనరేట్‌కి చేరుకున్న మంచు మోహన్ బాబు కుటుంబ వ్యవహారం



మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి
సినిమా యాక్టర్ మోహన్ బాబు కుటుంబ వ్యవహారం రాచకొండ కమిషనరేట్ కి చేరింది. ఒకపక్క జర్నలిస్టుల నిరసనల మధ్య ఈరోజు నేరెడ్మెట్ లోని రాచకొండ కమిషనర్ ను కలిసిన మంచు మనోజ్. నాకు న్యాయం జరుగుతుందని నమ్మకం ఉంది. పోలీస్ వ్యవస్థపై నమ్మకం ఉంది.. మేమంతా సామరస్యంగా సమస్య పరిష్కరించుకుంటాం.. మా అన్న విష్ణు ప్రోద్బలంతో ఇదంతా జరుగుతోంది.. మా అమ్మ ఆస్పత్రిలో అడ్మిట్ అయిందన్నది అవాస్తవం.. వినయ్ అనే వ్యక్తి విద్యానికేతన్ సంస్థల్లో అక్రమాలు చేస్తున్నాడు.. ఈ విషయాలేవి మా నాన్నకు తెలియవు.. వినయ్ మా ఇంట్లో చిచ్చురేపాడు.. మా ఇంట్లో గొడవకు కారణం నాకు తెలియదు.. తెలిసినా చెప్పను

-మంచు మనోజ్

## విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడం అభినందనీయం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను గణితంలో ప్రోత్సహించడం అభినందనీయమని డీఈవో రాజు అన్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లాస్థాయి గణిత ప్రతిభా పరీక్ష బహుమతుల ప్రదానంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో డీసీఈబీ సెక్రెటరీ లింగం, ఎంఈవో ఎల్లయ్య, గణిత ఫోరం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు తాడ్వాయి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి రామారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమారస్వామి పాల్గొన్నారు.

## గ్రామీణ నేపథ్యంలో పల్లె నా పల్లె పాట చిత్రీకరణ అభినందనీయం

### పేటలో సందడి చేసిన సినీతార అయేషా పాటిల్

### పల్లె నా పల్లె పాట ఆవిష్కరించిన సినీ తార ఆయేషా పాటిల్, 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్



నీలగిరి వార్త, సూర్యాపేట:-
గ్రామీణ ప్రాంత స్థితిగతులను అక్కడి వాతావరణాన్ని చక్కగా పాట రూపంలో పల్లె నా పల్లె పాట చిత్రీకరించి ఆవిష్కరించడం అభినందనీయమని 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు. కలియుగంలో పట్నం, హరిహర వీరమల్లు చిత్రాల ఫేమ్ సినీనటి ఆయేషా పాటిల్ తో కలసి పల్లె నా పల్లె పాటను బుధవారం ఆవిష్కరించి మాట్లాడారు. పల్లె నా పల్లె పాట చాలా బాగుందని పాటలో చిన్నారుల నటన అద్భుతంగా ఆకట్టుకుందన్నారు. పాటకు సంబంధించిన లిరిక్స్ తో పాటు మ్యూజిక్ డైరెక్షన్ అంత చక్కగా కుదిరిందని పల్లె వాతావరణం లో ఆ స్నేహాన్ని ఆనాటి స్థితిగతులను వివరిస్తూ చక్కగా పాట చిత్రీకరించారని కొనియాడారు. పల్లె నా పల్లె పాటను ప్రతి ఒక్కరు వీక్షించాలని కోరారు. అనంతరం సినీ తార ఆయేషా పాటిల్ చిన్నారులు ప్రజలతో కలసి సెల్ఫీలు దిగుతూ సందడి చేశారు. తాను గతంలో చేసిన చిత్రాలు ప్రస్తుతం చేయబోతున్న చిత్రాల విశేషాలను అభిమానులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ నాయకులు గండూరి కృపాకర్, పాట డైరెక్టర్ జెర్రిపోతుల రవి, నటీనటులు సుమలత, సుమశ్రీ, స్వప్నశ్రీ, ఎడిటింగ్ రామ్ రెడ్డి, గానం ఇమ్మడి అశోక్, మ్యూజిక్ బొబ్బిలి సురేష్, రమేష్, బెజగం ఫణి, బజ్జూరి శ్రీనివాస్, వీరభద్రం, కుక్కదపు బిక్షం, కళ్యాణ్, సందీప్, ఇస్మాయిల్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ జాయింట్ అసోషియన్ సంయుక్త కార్యదర్శిగా కొండ విజయ్



**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

తెలంగాణ ఒలింపిక్ ఆసోసియేషన్ జాయింట్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శిగా చందానగర్ కు చెందిన కొండ విజయ్ కుమార్ విజయం సాదించారు. బుధవారం యల్ బి స్టేడియంలో నిర్వహించిన ఒలింపిక్ ఆసోసియేషన్ ఎన్నికల ఫలితాల్లో మాజీ పార్లమెంట్ సభ్యుడు జితేందర్ రెడ్డి ప్యానల్ లో భాగంగా సంయుక్త కార్యదర్శిగా విజయం సాదించిన కొండ విజయ్ ను పలువురు అసోసియేషన్ సభ్యులతో పాటు పలు క్రీడ సంఘాల అద్యక్ష, ప్రధాన కార్యదర్శి లు అభినందించారు. ఎన్నికల ఫలితాల అనంతరం రిటర్నింగ్ అధికారి చేతుల మీదుగా విజయం పత్రాన్ని కొండ విజయ్ కుమార్ స్వీకరించారు. ఈ సందర్భంగా కొండ విజయ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి కోసం పాటుపడతానని తెలిపారు. వచ్చే ఒలింపిక్ క్రీడల్లో తెలంగాణ నుండి పాల్గొనే క్రీడాకారులు మంచి ఫలితాలు వచ్చేలా కృషి చేస్తామని తెలంగాణ ఒలింపిక్ అసోయేషన్ నూతన సంయుక్త కార్యదర్శికొండవిజయ్‌కుమార్ తెలిపారు.

## విద్యార్థులు సాహితీవేత్తలుగా ఎదగాలి: ఎంఈఓ



**నీలగిరి వార్త పాలకీడు**

విద్యార్థులు సాహిత్యం పై మక్కువ కలిగి ఉండి సాహితీవేత్తలుగా రచయితలుగా కవులుగా ఎదిగి భారతదేశ సాహిత్యాన్ని భవిష్యత్ తరాలకు అందించాలని పాలకీడు ఎంఈఓ ఇంజమూరి కాటయ్య అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక జడ్.పి.హెచ్.ఎస్ లో ప్రముఖ కవి రచయిత సుబ్రహ్మణ్య భారతి జయంతి వేడుకలు ఆయన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులందరూ భాషా, సంస్కృతి పరిరక్షణలో భాగస్వాములై, సుబ్రహ్మణ్య భారతి స్ఫూర్తితో సాహిత్య రంగంలో రాణించాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో ఉపేందర్ ,స్వప్న, శ్రీనివాస్ రెడ్డి, సైదులు, రెహమతునిస, నరేష్ పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటింటా పద్మశాలి సభ్యత్వం



**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని 18వ వార్డులో ఇంటింటా పద్మశాలి సభ్యత్వాన్ని వార్డు ఇన్చార్జి మాకం చంద్రమౌళి బుధవారం నిర్వహించారు. ఎన్టీఆర్ కాలనీ ,అంజయ్య కాలనీలోని పద్మశాలి ఎన్నికలను పురస్కరించుకొని నూతన సభ్యత్వ కార్యక్రమాలను చేపట్టామని ఆయన తెలిపారు .ప్రతి కుటుంబాన్ని వివరాలు సేకరించి పద్మశాలి నమోనా పత్రంలో వివరాలను ఫోటోలతో కూడిన సమాచారాన్ని సేకరించినట్లు తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఫోటోతో కూడిన వివరాలను అందించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పులిజాల నాగరాజు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి నల్లగొండ జిల్లా మాదిగ ఉద్యోగుల సమైక్య ఆధ్వర్యంలో తక్షణమే ఎస్సీవర్గీకరణ చేపట్టాలి

**ఎస్సీ వర్గీకరణఏకసభ్య కమిషన్ చైర్మన్ డాక్టర్ షమీం అత్తర్‌కు వినతి పత్రంఅందజేసిన మాదిగ ఉద్యోగులసమైక్య జాతీయప్రధాన కార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు మాదిగ**



**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 11**

మునగాల:ఉమ్మడి నల్గొండజిల్లా కేంద్రంలో బుధవారం నల్లగొండ కలెక్టర్ ఆఫీస్‌లో వర్గీక రణ పై వినతి పత్రాల సేకరించుటకు వచ్చిన ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ చైర్మన్ డాక్టర్ శ్రీ షమీంఅక్తర్ గారికిమరియువారిబృంద సభ్యులకు,మాదిగఉద్యోగుల సమైక్య రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ మల్లె పాక వెంకన్న మాదిగ ఆధ్వర్యంలో మాదిగ ఉద్యోగులసమైక్యజాతీయప్రధాన కార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు మాదిగ గారి సమక్షంలో, వెంటనే ఎస్సీ కేటగిరజేషన్ అమలు పరచాలని నల్గొండ జిల్లామాదిగ ఉద్యోగులసమైక్యరాష్ట్రకమిటీ తరపున వినతిపత్రం అందజేయడంజరిగింది,ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సమైక్య రాష్ట్ర కోశాధికారి శ్రీ జాన్ విల్సన్, ఎం.వి.ఎఫ్. రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ శ్రీలంక పల్లి నగేష్ మరియు ఎంఈఎఫ్ జిల్లా, డివిజన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడి చేసిన మోహన్ బాబు పై చర్యలు తీసుకోవాలి

**టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు కోల నాగేశ్వరరావు**









**నీలగిరి వార్త, హుజూర్ నగర్**

హైదరాబాద్ నగరంలో న్యూస్ కవరేజ్ కి వెళ్ళిన టీవీ9,ఈటీవీ,ఇతర జర్నలిస్టులపై దాడి చేసిన సినీ నటుడు మంచు మోహన్ బాబు పై చర్యలు తీసుకోవాలని టి యు డబ్ల్యూ జే, ఐ జేయు జిల్లా అధ్యక్షుడు కోలా నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడికి నిరసనగా సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో బుధవారం ఆర్డీఓ కార్యాలయంలో ఎదుట ధర్నా చేసి నిరసన వ్యక్తం చేసి డి ఏ ఓ రాజేందర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోలా నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాపై రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయని,వీటిని ప్రభుత్వం సీరియస్ గా తీసుకొని మీడియాపై దాడులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు ప్రజల సమస్యలు వెలికి తీస్తుంటే తట్టుకోలేని కొందరి వ్యక్తులు జర్నలిస్టులపై దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. ఇలాంటి వారి పట్ల ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుని, జర్నలిస్టులపై దాడులు జరిగితే శిక్షలు కఠినంగా ఉంటాయన్న భయం వారిలో ఏర్పడే విధంగా చట్టాలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జర్నలిస్ట్ నాయకులు దేవరం రాంరెడ్డి, బసవోజు శ్రీనివాస చారి ,రావుల రాజు, దొంతగాని రాజా రమేష్,ఇందిరాల రామకృష్ణ, ఆత్మూరి వెంకటేష్,పిల్లలమర్రి శ్రీనివాసరావు ,దేవర వెంకటరెడ్డి,కితా సుధాకర్,కోమరాజు అంజయ్య,షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన ఆధారంగానే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలి

**బీసీ నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**



**నీలగిరి వార్త హుజూర్ నగర్ :**

రూరల్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత 6వ తేదీ నుంచి కులగణన చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఆ గణన ఆధారంగానే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు వ్యాఖ్యానించారు.

బుధవారం నాడు ఆయన హుజూర్ నగర్ నియోజక వర్గకేంద్రంలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో 1931వ సంవత్సరంలో బ్రిటిష్ ప్రభుత్వం చేసిన కుల గణన చివరి దని, అప్పటినుంచి ఎన్నికైన అన్ని ప్రజా ప్రభుత్వాలు బీసీలను మోసం చేస్తూ కాలం వెళ్ళబుచ్చారని, దేశవ్యాప్తంగా రాష్ట్ర వ్యాప్తంగా అనేక విధాలుగా ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడంతో పాటు వివిధ రూపాల్లో ఆందోళనలు చేయడం ద్వారా ఎట్టకేలకు దిగివచ్చిన ప్రభుత్వాలు ఇటీవల కాలంలో బీహార్లోనూ ఆంధ్రప్రదేశ్లోనూ బీసీ కుల గణన చేపట్టారని ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం కూడా ముందుకు వచ్చి కుల గణన చేయడంహర్షణీయం అని ఆయన అన్నారు . కేంద్ర ప్రభుత్వ0 కూడాస్పందించి 2025 సంవత్సరంలో జరగనున్న జనగణలలో కుల గణన చేపట్టాలని, కులగణన తర్వాత ఆయా కులాల జనాభా నిష్పత్తి ప్రకారం బడ్జెట్లో నిధులతో పాటు చట్టసభల్లో కూడా జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. వాస్తవానికి భారతదేశంలో 2021 ప్రారంభంలోనే జనగణన చేపట్టాల్సి ఉండగా కోవిడ్ మహమ్మారి విజృంభించడం వల్ల జనగణన వాయిదా వేశారని 2011లో జనగణన చేశారని ఆ తర్వాత మళ్లీ జనాభా గణన జరగలేదని వివిధ రాజకీయ పార్టీలు బీసీ సంఘాలు నిరంతరం జనాభా గణ జరపాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం అలాంటి చర్యలు చేపట్టక పోవడం విచారకర ఆయన అన్నారు . ప్రభుత్వాలు ప్రకటించే నామినేటెడ్ పోస్టుల్లో కూడా బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని అన్ని రకాల కాంట్రాక్టు లలో కూడా బీసీలకు 50% రిజర్వేషన్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం నూతన కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

**గౌరవ అధ్యక్షులుగా బిక్కుమల్ల బాల నరసింహ**
**అధ్యక్షులుగా పానుగంటి మల్లయ్య**
**ప్రధాన కార్యదర్శిగా శీల వెంకన్న**
**కోశాధికారిగా ఇమ్మడి భద్రయ్య**
**2024-2027 సంవత్సరానికిగాను**
**పాలకవర్గం ప్రమాణస్వీకారం**
**పాలకవర్గం సమిష్టి కృషితో దేవాలయ అభివృద్ధి**
**చేపడతా పి ఎస్ టి లు**





**దేవరకొండ నీలగిరి వార్త**

దేవాలయ అభివృద్ధి కోసం నూతన కమిటీ పాలకవర్గం సమన్వయంతో అందరినీ కలుపుకొని సమిష్టి నిర్ణయాలతో ముందుకు పోతామని నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు పానుగంటి మల్లయ్య అన్నారు. శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం గీతా మందిరం నూతనంగా కార్యవర్గం ప్రమాణ స్వీకారం బుధవారం దేవాలయంలో ఎన్నికల నిర్వహణ అధికారులు పంగులూరి లింగయ్య సముద్రాల నరహరి సమక్షంలో పాలకవర్గం ప్రమాణస్వీకారం నిర్వహించారు. దేవాలయ నూతన గౌరవ అధ్యక్షులుగా బిక్కుమల్ల బాల నరసింహ, అధ్యక్షులుగా పానగంటి మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా శీల వెంకన్న ,కోశాధికారిగా ఇమ్మడి భద్రయ్య తో పాటు ఉపాధ్యక్షులు కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన దేవరకొండ మునిసిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ మాట్లాడుతూ దేవాలయం భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆయన అన్నారు. దేవాలయ నూతన అధ్యక్షులు పానుగంటి మల్లయ్య మాట్లాడుతూ కార్యవర్గం పై ప్రత్యేక బాధ్యత ఉంచి తనను అధ్యక్షులుగా నియమకం చేశారని దేవాలయాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రధాన కార్యదర్శి శీల వెంకన్న మాట్లాడుతూ దేవాలయ కళ్యాణమండపంతో పాటు దేవాలయాన్ని నూతనంగా అన్ని హంగులతో నిర్మించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. కోశాధికారి ఇమ్మడి భద్రయ్య మాట్లాడుతూ దాతల సహకారంతో దేవాలయాన్ని మరింత అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తామని తనను ఎన్నుకున్న కార్యవర్గ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో దొడ్డి అశోక్ దేవేందర్ గాజుల ఆంజనేయులు వాస వెంకటేశ్వర్లు నీల లక్ష్మయ్య రాము చౌహాన్ కర్నాటి పురుషోత్తం పోలా శ్రీను చిలువేరు చంద్రమౌళి నాగేశ్వరరావు సోమ నరేందర్ సముద్రాల వెంకన్న వనం జగదీశ్వర్ సముద్రాల ధనయ్య దొడ్డి సుధాకర్ నీలపాండరాయ్య దొడ్డి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మోహన్ బాబు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**టి యు డబ్ల్యూ జే ఐజేయు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణ బంటు**



**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

కవరేజ్ కి వెళ్ళిన మీడియా ప్రతినిధులపై అకారణంగా దాడి చేసి గాయపరిచి అసభ్య పదజాలంతో దూషించిన సినీ నటుడు మంచు మోహన్ బాబు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ అనుబంధం) సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణ బంటు డిమాండ్ చేశారు. టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్ర కమిటీ సభ్యులు చలసాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన ప్రదర్శన చేసి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కు వినతి పత్రం సమర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వృత్తి బాధ్యతగా కవరేజ్ కి వెళ్లిన మీడియా ప్రతినిధులను దూషించి దాడి చేయడం హేయమైన చర్య అని ఆయన అభివర్ణించారు. ఒక సీనియర్ నటుడుగా పద్మశ్రీ అవార్డు పొందిన నటుడు మోహన్ బాబు ప్రతి విషయంలో ఓర్పు వహించాలని ఆయన వివరించారు. మోహన్ బాబు దుందుడుకుగా వ్యవహరించి కవరేజ్ కి వచ్చిన టీవీ9 ప్రతినిధి రంజిత్ తో పాటు ఎన్టీవీ, ఈటీవీ ప్రతినిధులపై కూడా దాడి చేయడం సిగ్గుచేటు అని, ఇలాంటి తలవొంపులు తెచ్చే విషయాల పట్ల మోహన్ బాబు ఓర్పుతో వ్యవహరించాల్సి నీ మంచి మనసు ఉండాల్సి ఉండేదని ఆయన హితవు పలికారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మీడియా స్వేచ్ఛను హరిస్తూ మీడియా ప్రజలపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన చట్టాలను తీసుకువచ్చి మీడియా వారిపై దాడి చేసిన వారిని చట్టప్రకారం కఠినంగా శిక్షించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఇంకా టి యు డబ్ల్యూ జే ఐజేయు సూర్యాపేట జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్లికార్జున్ రెబ్బ విజయకుమార్ లు మాట్లాడారు. ఇంకా ఈ నిరసన ప్రదర్శన కార్యక్రమంలో విలేకరులు తండు వెంకటేష్, మధు, వేణుమాధవ్, జనార్ధన చారి, పాషా, పల్లె మణి బాబు, రామచంద్ర రాజు, వెంకటేష్, విక్రం, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ కళ్యాణ మండపంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యశోద ఆసుపత్రి హైదరాబాద్ వారిచే ఉచితంగా అన్ని రకాల జబ్బులకు వైద్యాన్ని అందించి ఉచితంగా మందులు అందజేస్తారని తెలిపారు ఉదయం 9 గంటల నుండి రెండు గంటల వరకు ఉచిత మెగా వైద్య శిబిరం కొనసాగుతుందని ఈ యొక్క శిబిరాన్ని పట్టణ ప్రజలందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. వైద్య శిబిరంలో గుండె కాళ్ల నొప్పులు షుగర్ బీపీ కంటి గర్భ ధారణకు సంబంధించిన వైద్య నిపుణులచే పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు.

## ఆర్థిక సహాయం



**నీలగిరి వార్త పాలకీడు**

పాలకవీడు మండలం లోని శూన్యం పహాడ్ గ్రామానికి చెందిన గుజ్జుల శివ ఇటీవల కాలంలో మరణించగా బుధవారం వారి పెద్దకర్మ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాలోత్ మోతిలాల్ నాయక్ యాభై కిలోల బియ్యం ,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రమవత్ నీమా నాయక్ ఏనిమిది వేల రూపాయలు ఆర్థిక సాయం చేసి శివ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అతని ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అబ్రహం, కృష్ణ ,సుబ్బారావు, తరుణ్ ,పాల్గొన్నారు.

## అన్నదానం మహాదానం






**నీలగిరి వార్త, సూర్యాపేట:**

నలబై రోజుల పాటు దీక్షలో వుండే స్వాములకు అన్నదానం చేయడం చాలా సంతోషంగా వుందని పబ్లిక్ క్లబ్ ఇసి మెంబర్ రాచకొండ శ్రీనివాస్ అన్నారు. బుధవారం నాడు స్థానిక విద్యానగర్ లోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం నందు అయ్యప్ప, హనుమాన్ దీక్ష స్వాములకు రాచకొండ శ్రీనివాస్ దంపతులు, సంగు నవీన్ కుమార్ దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అన్నదానం మహాదానమని, దేవాలయంలో స్వాములకు అన్నదానం కార్యక్రమం నిర్వహించిన రాచకొండ శ్రీనివాస్ దంపతులు, సంగు నవీన్ కుమార్ దంపతులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

## పిల్లలమర్రిలో ఘనంగా అయ్యప్ప పడిపూజ మహోత్సవం



**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి ఎరకేశ్వరస్వామి దేవాలయంలో బుధవారం అయ్యప్ప పడి పూజ మహోత్సవం ఘనంగా జరిగింది. ముందుగా గణపతి, సుబ్రమణ్య స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప స్వామికి రంగురంగుల పండ్లు, పూలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అందంగా అలంకరించిన 18 మెట్లపై కర్పూరం జ్యోతులను వెలిగించి భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. కడారి వెంకన్న గురు స్వామి నిర్వహించిన పూజలో నల్లగొండ జిల్లా తిప్పర్తికి చెందిన ఈద సంజీవ ఆధ్వర్యంలో పాటలుపాడుతూ భజనలు చేశారు. ఈ కార్యక్రమంలో దాతలు, పిల్లలమర్రి దీక్షాస్వాములు, భక్తులు పాల్గొన్నారు.



పద్మశాలి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈరోజు చేరిపల్లి ఎల్లయ్య గారు చెరిపల్లి విజయలక్ష్మి గారు 10. వ వార్డు లో గడప గడపకు వెళ్లి నమోదు చేస్తున్నారు.

## మునగాలలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 11

మునగాల: క్రిస్మస్ సెలబ్రేషన్స్ లోభాగంగామునగాలలోని,ఎస్సీ కాలనీలో ఆర్మీ ఆఫ్ క్రైస్ట్ మినిస్ట్రీస్ మంగళవారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా కొవ్వొత్తులతో దీపాలు వెలిగించిన అనంతరం కేక్ కట్ చేశారు.ఈసందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సామాజికసేవకార్యకర్త గంధం సైదులు మాట్లాడుతూ, సమాజంలో చెడును పారద్రోలి తోటివారికి సహాయపడేందుకు ఏసుక్రీస్తు బోధనలు ఎంతగానో ఉపయోగపడ్డాయి అన్నారు.ఏసు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆచరిస్తూ పేదలను ఆదుకునేందుకు సహాయపడాలన్నారు.సమాజంలో ఉన్న చెడును పారద్రోలి యువత సన్మార్గంలో నడవాలని, ఇలాంటి వేడుకలను ముందు ముందు ఘనంగానిర్వహించుకునేందుకు తనవంతు సహకారం అందిస్తానన్నారు.పాస్టర్ స్టీఫెన్ పాల్ అక్కడికి వచ్చిన దైవజనులకు ఏసుక్రీస్తు బోధనలను వినిపించారు.డాక్టర్ ప్రభుకిరణ్ టీం ఆధ్వర్యంలో జరిగిన క్రీస్తు కొరకు ధూం.. ధాం.. కార్యక్రమం పలువురిని ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో,నిర్వాహకులు నెమ్మది పవన్, ఎల్ శ్రీకాంత్, సూరెపల్లి కోటేష్, పొన్నాల పీటర్, శివ, దినేష్, వినీత్,తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో మరణించిన ఉద్యోగికి ఐదు లక్షల 36వేల రూపాయలు అందజేత

**సహకార బ్యాంక్ డిండి మేనేజర్ కుటుంబ సభ్యులకు 5,36,000 రూపాయల చెక్కు అందజేత**

**కుటుంబానికి అండగా ఉంటాం**

**డిసిబిసి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ నియోజకవర్గంలోని డిండి సహకార బ్యాంక్ లో మేనేజర్ గా పనిచేస్తున్న సయ్యద్ ఖాదర్ పాషా ఇటీవల మరణించారు. ఆయన కుటుంబాన్ని ఆదుకోవడం కోసం జిల్లా నల్గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు కార్యాలయం నుండి 5,36,000 రూపాయల చెక్కును డి సి బి సి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి బుధవారం కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకులో పనిచేసే ఉద్యోగులను అన్ని విధాల ఆదుకుంటామని ఆయన మరణం కుటుంబ సభ్యులకు తీరని లోటని ప్రభుత్వం వారి కుటుంబ సభ్యులకు బాసటగా ఉంటుందని తెలిపారు.

## రాజన్న ఆలయ ఈవో అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

**మంత్రి కొండ సురేఖ ను బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి డిమాండ్**



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ రాజన్న ఆలయం ముందు నిరసన వ్యక్తం చేసిన బిజెపి పట్టణ అధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు నాయకులు మంత్రి సిఫారసు లేక ద్వారానే మంత్రి అనుచరుడు రాంబాబు 66 కోడెలను తీసుకెళ్లారు ఇందులోని 28 కోడేలు వదశాలకు అమ్మారు వరంగల్ జిల్లా గీసుకొండ పోలీసులు కోడెల అక్రమాలను తేల్చి మంత్రి అనుచరుడు రాంబాబు మరో ఇద్దరిని అరెస్టు చేశారు సంబంధమే లేదు అంతా ఆరోపణ అని ప్రకటించిన మంత్రి కొండ సురేఖ సమాధానం చెప్పాలని డిమాండ్ సాక్షాత్తు రాజన్న కోడెలను మంత్రి సిఫారసు ద్వారా తీసుకెళ్లి అమ్ముకున్న వైనంపై పూర్తిస్థాయి విచారణ జరిపి రాజన్న ఆలయ ఈవో అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ రాజన్న కోడెలను అక్రమంగా అప్పగించిన వ్యవహారంలో మంత్రిని బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి డిమాండ్ మంత్రి కొండ సురేఖ కూడా రాజన్నకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఏఐటియుసి జిల్లా ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల ధర్నా

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన 10 వేల రూ.. గ్యాస్ సిలిండర్ల గురించి రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పైన ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయం ధర్నా చేశారు 22 సంవత్సరాల నుండి మధ్యాహ్న భోజనం వంటలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు సొంత వంటపతో పాత్రలతో వంటలు చేస్తున్నామని మాకు న్యాయం జరగాలని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి మీసం లక్ష్మణ్ ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కె.వి అనసూర్య బి రెడ్డి లక్ష్మి రాజమణి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు మధ్యాహ్న భోజన పథకం నిర్వకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే సమగ్రంగా నిర్వహించాలి

**మధ్యవర్తుల ప్రమేయం లేకుండా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలి**

**మండల కాంగ్రెస్ పార్టీనాయకులు మండవ చంద్రయ్య**






మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 11

మునగాల:ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాచేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను అన్ని గ్రామాల్లో గ్రామస్థాయి అధికారులు సమగ్రంగా సర్వే నిర్వహించాలని, ప్రభుత్వంనామ్స్ ప్రకారం బి.పి.ఎల్. కుటుంబాలకు అర్హత కలిగినవారికి మాత్రమే గుర్తించి ఇవ్వాలని, ఈ పథకంలో ఎటువంటి మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని ఎవరుకూడా నేను ఇందిరమ్మ ఇల్లుఇస్తానని, నమ్మబలికి డబ్బులువసూలుచేస్తే అట్టివారిపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని ఎవరు కూడా దళారులను నమ్మొద్దని ఈ సందర్భంగా,మునగాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండవ చంద్రయ్య మంగళవారం కోరారు, మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులకు ఇందిరమ్మ ఇండ్ల సమగ్ర సర్వేపై ప్రభుత్వం ప్రజా పాలనలో చేపట్టిన దరఖాస్తుల్లో ఇం డ్లకోసం దరఖాస్తుచేస్తున్న ప్రతి దరఖాస్తుదారుని ఇంటికి వెళ్లి ఆయాకుటుంబాల్లో స్థితిగతులను తెలుసుకొని సర్వే నిర్వహించి మీయొక్క నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తారని,ఈసందర్భంగా తెలిపారు. ఈకార్యక్రమంలో మునగాల మండల కాంగ్రెస్ పార్టీనాయకులు మండవ చంద్రయ్య, పనస పెద్ద శ్రీను,సిద్దుల నాగేశ్వరరావు,మండవ లక్ష్మీనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయి

**క్రీడల ద్వారా మానసిక ప్రశాంతత**

**మునిసిపల్ లెవెల్ కబడ్డీ పోటీలు ప్రారంభం**

**ప్రారంభించిన ఆర్డీవో రమణారెడ్డి , ఎంపీడీవో డానియల్ ,**

**మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ**

**విద్యార్థిని విద్యార్థులు క్రీడల్లో రాణించాలి**



దేవరకొండ నీలగిరి వార్త

క్రీడలు మానసిక ప్రశాంతతతో పాటు దేహదారుఢ్యాన్ని పెంపొందిస్తారని దేవరకొండ మునిసిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మునిసిపల్ లెవెల్ కబడ్డీ కోకో క్రీడలను ఆయన ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో తరగతి గదిలో భట్టి పట్టి చదివే పరిస్థితి దాపురించిందని జాతీయ క్రీడలు విద్యార్థులు రాణించలేకపోతున్నారని ప్రతి పాఠశాలలో రెండు గంటలు ఆటలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ, రమణారెడ్డి ,మునిసిపల్ కమీషనర్, వై సుదర్శన్, యం.పి.డి.ఓ, డానియల్, ఎమ్.ఈ.ఓ. మాతృనాయక్ మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## జర్నలిస్టులపై దాడిని ఖండిస్తూ వేములవాడ ప్రెస్ క్లబ్ టియుడబ్ల్యూజే ఐజేయు ఆధ్వర్యంలో ర్యాలీ



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో తహసిల్దార్ మహేష్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు .రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో జర్నలిస్టులపై దాడిని ఖండిస్తూ వేములవాడ ప్రెస్ క్లబ్ టియుడబ్ల్యూజే ఐజేయు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహసిల్దార్ మహేష్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు సినీనటుడు మోహన్ బాబు కుటుంబాల తగాదాల వల్ల మీడియా కవరేజ్ కు వెళ్ళిన పాత్రికేయులపై దాడులు చేయడం సిగ్గుచేటు అన్నారు. మోహన్ బాబును అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్టపాక లక్ష్మణ్ ఉపాధ్యక్షులు తాళ్లపల్లి ప్రశాంత్ ప్రధాన కార్యదర్శి నూగురి మహేష్ సంయుక్త కార్యదర్శి దూలం సంపత్ మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు హింగే శ్రీనివాస్ ప్రెస్ క్లబ్ సభ్యులు మ్యాన శ్రీనివాస్ చంద్రశేఖర్ బుజ్జన్న పంపరి శంకర్ పారువెల్లి శ్రీనివాస్ కలీం పాష సాయిబాబా తూప్ కారీ శ్రీనివాస్ పరశురాములు జిల్లా దాడుల నివారణ కమిటీ కన్వీనర్ కొక్కుల శ్రీనివాస్ బావండ్ల బాబు ఏంఏ మన్నాన్ జోగ్రిగల రవీందర్ ప్రెస్ క్లబ్ సభ్యులు ఉన్నారు.



## దేవరకొండ పదవ వార్డులో పద్మశాలి సభ్యత్వం నమోదు

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని 10 వ, వార్డు అయ్యప్ప నగర్లో పద్మశాలి ఇంటింటా సభ్యత నమోదు కార్యక్రమాన్ని ఇన్చార్జి చేరిపల్లి జయలక్ష్మి యల్లయ్య ఆధ్వర్యంలో బుధవారం ముమ్మరంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ వార్డులో ఇప్పటికే పూర్తిస్థాయిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. ఇంటింటికి ఇచ్చే పత్రాలలో పూర్తి వివరాలు తెలియజేయాలని 18 సంవత్సరాల నుండిన వారికి ఫోటోతో కూడిన సభ్యత్వాన్ని సేకరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంజి యాదమ్మ ,తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులపై మొబైల్ యాప్ ద్వారా విచారణ జరుపుతున్న ప్రక్రియను పరిశీలిస్తున్న కోదాడ ఆర్డీవో





మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 11

మునగాల: మండలపరిధిలోని నారాయణగూడెం, మరియు కృష్ణానగర్,గ్రామాలలో ప్రజాపాలనలో వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులపై మొబైల్ ఆప్ ద్వారా విచారణలు జరుపుతున్న ప్రక్రియను గౌరవ రెవెన్యూ డివిజనల్ అధికారి కోదాడ శ్రీ సూర్య నారాయణ పరిశీలన జరిపినారు.ఈకార్యక్రమంలో తహసిల్దార్ ఆంజనేయులు ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, పంచాయతీ కార్యదర్శులు నారాయణగూడెం, రజిత, కృష్ణనగర్, సైదులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

## రాజన్న సన్నిధిలో గీతా జయంతి ఉత్సవాలు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో మూడు రోజుల పాటు గీతా జయంతి ఉత్సవాలు వైభవంగా జరగనున్నాయి. ఉదయం అద్దాల మండపంలో స్వస్తి పుణ్యాహవాచనంతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు ప్రతిరోజు శ్రీ స్వామివారికి మాహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం పరివార దేవతార్చనలను అర్చకులు వేదమంత్రాలతో నిర్వహిస్తారు నాగిరెడ్డి మండపంలో సంస్కృత పాఠశాల విద్యార్థిని విద్యార్థులచే భగవద్గీత పఠనం ఈ సందర్భంగా మూడు రోజులు స్వామివారికి భక్తుల అభిషేకాలు ఉదయం 8 నుండి చేయబడును అని ఆలయ అధికారులు తెలిపారు.

## నిబంధనలు పాటిస్తూ అభ్యర్థులు గ్రూప్-2 పరీక్షలకు హాజరు కావాలి

- **జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**
- **అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి**
- **పరీక్ష కేంద్రాలకు సెల్ ఫోన్ , ఇతర ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ అనుమతి లేదు**
- **గ్రూప్ 2 పరీక్షల నేపథ్యంలో అభ్యర్థులకు పలు సూచనలు జారీచేసిన జిల్లా కలెక్టర్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్దేశించిన నిబంధనలను పాటిస్తూ అభ్యర్థులు ప్రశాంతంగా గ్రూప్-2 పరీక్షలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 15 %ఢ% 16 న ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5.30 వరకు రెండు సెషన్లు గ్రూప్ 2 పరీక్షలు జరుగుతాయని, అభ్యర్థులకు అవసరమైన మేర పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశామని, డిసెంబర్ 9 నుంచి అభ్యర్థులు తమ హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

కామారెడ్డి పట్టణంలో 19 కేంద్రాల్లో 8085 మంది అభ్యర్థులు గ్రూప్ 2 పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు.పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్ లో 8.30 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 1.30 నుంచి అనుమతించడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల గేటు ఉదయం 9.30 గంటలకు, మధ్యాహ్నం 2.30 గంటలకు మూసి వేస్తామని, దీని తర్వాత పరీక్ష కేంద్రాలకు ఎవరిని అనుమతించడం జరగదని, అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ కోరారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు తమ వెంట బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్నులు, ఫోటోతో కూడిన హాల్ టికెట్, ప్రభుత్వం చేజారి చేసిన ఒరిజినల్ ఫోటోతో కూడిన ఐడెంటిటీ ప్రూఫ్ తీసుకుని రావాలని, హాల్ టికెట్ పై పాస్పోర్ట్ సైజ్ ఫోటో ముద్రించి తీసుకుని రావాలని, ఒకే హాల్ టికెట్ ను పరీక్ష మొత్తం వినియోగించాలని తెలిపారు.

హాల్ టికెట్ లో ఫోటో సరిగ్గా లేకపోతే అభ్యర్థి 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు గెజిటెడ్ అధికారి లేదా చివర చదివిన విద్యా సంస్థ ప్రిన్సిపల్ సంతకంతో తీసుకువచ్చి పరీక్షా హాల్లో ఇన్విజిలేటర్కు అప్పగించాలని అన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి ఒక రోజు ముందు వచ్చి చూసుకోవాలని కలెక్టర్ సూచించారు.పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు క్యాలిక్యులేటర్ సెల్ఫోన్ పెన్ డ్రైవ్ ,బ్లూ టూత్ డివైసెస్, హ్యాండ్ బ్యాగ్ లు, ఆభరణాలు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్ మొదలగు సామాగ్రి తీసుకుని రావడానికి వీల్లేదని , చెప్పులు మాత్రమే వేసుకుని రావాలని షూస్ వేసుకోవద్దని, సెల్ఫోన్ బ్లూటూత్ ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అభ్యర్థులు తీసుకువచ్చినట్లైతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటూ అభ్యర్థిని ఇన్వాలిడేషన్ చేయడం జరుగుతుందని అన్నారు. బయోమెట్రిక్ ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థులు పరీక్ష హాల్ విడిచి వెళ్ళరాదని, బయోమెట్రిక్ ఇవ్వని అభ్యర్థుల ఓఎంఆర్ షీట్ వ్యాలీడ్ కాదని, బయోమెట్రిక్ విధానం ఉన్న నేపథ్యంలో అభ్యర్థులు మెహందీ, టాటూ వంటివి పెట్టుకోవద్దని అన్నారు. ప్రతి పేపర్ సమయంలో అభ్యర్థి ఇన్విజిలేటర్



సమక్షంలో హాల్ టికెట్ పై సంతకం పెట్టాలని అన్నారు. మోడల్ ఓ.ఎం.ఆర్ షీట్లను వెబ్ సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకుని సరిగ్గా బబుల్స్ చేయడం ప్రాక్టీస్ చేయాలని, ఓ.ఎం.ఆర్ షీట్ ను సరిగా చెక్ చేసుకోవాలని, పరీక్ష ముగిసే వరకు అభ్యర్థులు పరీక్షా హాల్ ను విడిచి వెళ్లడానికి వీలులేదని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.190 మంది దివ్యాంగ అభ్యర్థులకు పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళా శాలలో వింగ్ ఏ, బి గదులను ఏర్పాటుచేయడం జరిగిందని తెలిపారు. అంధులు, పరీక్ష స్వయంగా రాయలేని వారికి 23 మంది సహాయకులుగా (స్క్రైబ్స్) నియమించడం జరిగిందని తెలిపారు. అలాంటి అభ్యర్థులు సదరం సర్టిఫికెట్/ అపెండిక్ - 3 తప్పనిసరిగాచీఫ్సూపరింటెండెంట్లకు చూపించాలని తెలిపారు.

# సినీనటుడు మోహన్ బాబును అరెస్ట్ చేయాలి

## టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు రజినీకాంత్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

సినీనటుడు మోహన్ బాబును అరెస్ట్ చేయాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు రజినీకాంత్ డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్ లో మీడియా ప్రతినిధులపై మోహన్ బాబు దాడి చేయడాన్ని నిరసిస్తూ జిల్లా కేంద్రంలో జర్నలిస్టులు కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు రజనీకాంత్ మాట్లాడుతూ.. జర్నలిస్టులపై దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే(ఐజేయూ) ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఆబిద్, ఆర్గనైజేషన్ సెక్రెటరీ రజాక్, శ్రీకాంత్, రామేశ్వర్, శంకర్, శివ, చక్రధర్ యూనియన్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన అయ్యప్ప భక్తులు అభినందనీయులు

## లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ



ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 11:

దీక్షలో ఉన్న స్వామి అయ్యప్ప భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సమాజం అభ్యున్నతి కోసం రక్తదానం చేయడం ఎంతో అభినందనీయమని ఖమ్మం లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం స్థానిక వీడియోస్ కాలనీలోని శ్రీతాంధ్ర అన్న ప్రసాదం కేంద్రంలో శ్రీ రాంప్రసాద్ గురూజీ, ఖమ్మం లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాంప్రసాద్ గురూజీ గత కొన్ని సంవత్సరాలుగా అకుంఠత దీక్షతో ప్రతి ఏటా దీక్షలో ఉన్న అయ్యప్ప భక్తులకు లేదనకుండా తమ కేంద్రానికి వచ్చిన వారికి అన్నదానం చేయడం ఎంతో గొప్ప కార్యక్రమమని అన్నారు. మేము అడిగిన వెంటనే రక్తదాన శిబిర నిర్వహణకు మాతో కలిసి ముందుకు రావడం వారి గొప్ప గుణానికి నిదర్శనం అని అన్నారు. ఈ సందర్భంగా దాదాపు 20 మంది అయ్యప్ప భక్తులు స్వచ్ఛందంగా తమ రక్తాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకుకు దానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి గెల్లా శ్రీరామ్, లయన్స్ నిర్వాహక సభ్యులు డాక్టర్ రాఘవరెడ్డి, డిపిసి రావు, విశ్వేశ్వరరావు, కృష్ణమూర్తి, వెంకయ్య, హలీం డాక్టర్ సందీప్ ప్రభుత్వ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గీతా జయంతి వేడుకలు

## విద్యార్థులకు భగవద్గీత పుస్తకాల వితరణ



నర్సంపేట నీలగిరి వార్త.

బుధవారం స్థానిక నర్సంపేట మదర్స్ ల్యాండ్ హైస్కూల్ లో మధ్యాహ్నం 2 గంటలకు గీతా జయంతి భగవద్గీత జన్మదినోత్స వేడుకలు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ వికాస తరంగిని సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థుల మధ్య ఘనంగా భగవద్గీత గ్రంధావిష్కరన జరిగింది, కార్యక్రమంలో తొలుత లో పాఠశాల కారాస్పాండె%శీ%ట్ పాశికంటి నవిత రమేష్ ధర్మాఛార్య బాధ్యులు రంగనాధ స్వామి, వికాస తరంగిని బాధ్యులు మహిళలు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమంన్విధ్యార్థుల మధ్య ప్రారంభం చేశారు, శ్రీ నవిత మాట్లాడుతూ విద్యార్థులకు సభనుద్దెశించి గీత జయంతి శుభాకాంక్షలు తెలిపారు, ఇట్టి వేడుకల సందర్భంగా రంగనాధ స్వామి మాట్లాడుతు తిరుమల తిరుపతి వారి భగవద్గీత పుస్తకాలు విద్యార్థి దశలోనే మనస్సుకు తెలియాలని అవతార పురుషులు అపుడప్పుడు పుడతారు వారు చేపట్టే కార్యాలు సమసమాజ ఉద్దారనకే వారే పరమహ%శీ%స పరివ్రాజకులు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామి వారు 116 అడుగుల సమతామూర్తిని అట్లాగే 108 దివ్యదేశాల ప్రతిష్ట చేసి ఎన్నో దార్మిక కార్యక్రమాలు చేపడుతున్నారు, ఆ బాటలో వెళ్లాలని, హిందూ ధర్మ ప్రచారం లో భాగంగా తిరుమల తిరుపతి వారి భగవద్గీత గ్రంధం విద్యార్థులదరికి ఇస్తన్నామని చెప్పారు, విటి బాధ్యులు శ్రీధర్ యతిపతి మాట్లాడుతూ ధర్మాన్ని పెంపొ%శీ%ది%శీ%చాడానికి, చిన్న సమష్య వచ్చినా గాని భగవద్గీత శ్లోకాలు పటిస్తే మనశాంతి కలుగుతందని చెప్పారు, కార్యక్రమంలో వికాస తరంగిని బాధ్యులు కోటా. శ్రీనివాస్, చంద్రశేఖర్, పంచమర్తి.సరిత,బండారి. కవిత వద్దే.శ్రీలక్ష్మి, దాస్యం. రూపావతి, పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు గోగినేని శ్రీనివాస్ అధ్యాపక బృందం పాల్గొని కార్యక్రమం సుసంపన్నం చేశారు.

# జర్నలిస్టులపై దాడికి పాల్పడిన మోహన్ బాబును అరెస్టు చేయాలి

**జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి!**

**ఖమ్మంలోటీయుడబ్ల్యుజె(ఐ జేయు) ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ**

**జిల్లా పోలీస్ కమీషనర్ కు వినతిపత్రం అందజేత**

**మోహన్ బాబు ఇది రిల్ కాదు, రియల్ లైఫ్**

**వనం వెంకటేశ్వర్లు**



ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 11:

హైదరాబాదులో జర్నలిస్టులపై దాడికి పాల్పడ్డ సినీ నటుడు మోహన్ బాబుని, అతని అనుచరులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ టీయూడబ్ల్యూజే (ఐజేయు ) ఖమ్మం జిల్లా కమిటి ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం నగరంలో నల్లబ్యాడ్జీలను ,ప్లకార్డులను ధరించి నిరసన ర్యాలీ నిర్వహించి జిల్లా పోలీస్ కమీషనర్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యుజె (ఐజెయు) జిల్లా అధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు మాట్లాడ్తూ రాష్ట్రంలో రోజు రోజుకు జర్నలిస్టులపై రక్షణ లేకుండా పోతుందని, సెలబ్రిటీలు సైతం పాత్రికేయులపై దాడి చేయడం అంత్యంత శోచనీయమన్నారు. మోహన్ బాబు కుటుంబ తగాదాలపై ఒకరినొక్కరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసుకున్న తరువాతనే మీడియా అతని నివాస ప్రాంతానికి చేరుకుందని,అయితే మీడియాను నియంత్రించే హక్కుగాని ,దాడి చేసే హక్కు గాని మోహన్ బాబుకు లేదన్నారు. విధినిర్వహణలో భాగంగా న్యూస్ కవరేజికి వెళ్ళిన జర్నలిస్టులపై మోహన్ బాబు తన అనుచరులు,రౌడి లు, గుండాల,బౌన్స్ లర్లతో దాడి చేయించడాన్ని తమ యూనియన్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ ఘటనలో టివి9 రిపోర్టర్ రంజిత్ పాటు టివి5 వీడియో జర్నలిస్టు కూడా తీవ్రంగా గాయపడ్డారని,ఇలాంటి దాడుల వల్ల జర్నలిస్టులను భయపెట్టాలని చూస్తే సహించేది లేదని పేర్కొన్నారు. సమాజ హితానికి పాటుపడుతున్న జర్నలిస్టులపై దాడికి పాల్పడడం ప్రతి ఒక్కరికి ఫ్యాషన్‌గా మారిందని విమర్శించారు. మీడియాతో మాట్లాడేటప్పుడు సంయమనంతో వ్యవహరించాల్సింది పోయి నోటి దురుసుతనంతో వ్యవహరించడం కాకుండా భౌతిక దాడులకు దిగడం క్షమించరానిదని అన్నారు ఇలాంటి దాడులు పున రావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రీల్ జీవితంలో విలన్ పాత్రలు పోషించిన మోహన్ బాబు,నిజ జీవితంలోకూడా విలన్ మాదిరిగా వ్యవహరించడం తగదన్నారు. గతంలో కూడా ఇలాగే పలువురుని దూషించడం,దాడి చేయడం జరిగిందని, తక్షణమే మోహన్ బాబును, అతని అనుచరులను అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు తగిన రక్షణ కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లా ఎలక్ట్రానికి మీడియా అసోసియేషన్ అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ మాట్లాడుతూ వీధి రౌడీ లాగా ప్రవర్తించిన మోహన్ బాబును తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. విచక్షణ కోల్పోయి వ్యవహరించిన మోహన్ బాబుపై ప్రభు త్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో కూడా ఆయన పలువురుపై దాడి చేసిన సంఘటనలు ఉన్నాయన్నారు. స్థంభాద్రి జర్నలిస్టు హౌజింగ్ సోసైటీ అధ్యక్షులు,ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కనకం సైదులు మాట్లాడ్తూ సినిమా నటుల చిత్రల ప్రచారానికి,ఫ్రి రీలిజ్ కి,ఆడియో రీలిజ్ కి మీడియా కావాలి కాని అదే మీడియాపై ఒక నటుడు దాడి చేస్తే చిత్ర పరిశ్రమల్లో ఎవ్వరూ కూడా ఖండించకపోవడం దారుణమన్నారు. మోహన్ బాబును తక్షణమే అరెస్టు చేసి జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె (ఐజెయు)నగర శాఖ అధ్యక్షులు మైసాపాపారావు, కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్ ,జిల్లా కోశాధికారి జనతా శివ, ఉపాధ్యక్షులు మైనోద్దీన్, జిల్లా నాయకులు జనార్ధనాచారి. ఎలక్ట్రానిక్ మీడియా అసిసోయేషన్ జిల్లా ఉపాధ్యక్షులు మామిడాల భూపాల్ రావు, కార్యదర్శి అయ్యప్ప, మహేందర్, నగర నాయకులు ఏలూరు వేణుగోపాల్, కళ్యాణ్, ,మేడి రమేశ్, ఉపేందర్ రెడ్డి ,కొత్తూరు రమేశ్,బుర్రి శ్రీనివాస్, సాయి,శ్రీధర్ శర్మ ,ప్రెస్ క్లబ్ కోశాధికారి నామ పురుషోత్తం, వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అలస్యం అప్పారావు. జిల్లా నాయకులు ఎల్ సుధాకర్, ఎన్ సంపత్ కుమార్, గణేశ్, ప్రద్వి, వి వినయ్ కుమార్,ఫయాజ్, రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల ఐక్యతవర్ధిల్లాలని,జర్నలిస్టులపై దాడిని ఖండించాలని,దాడికి పాల్పడ్డ మోహన్ బాబు పై చట్టరీత్యా కఠినంగా చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. అనంతరం జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్ దత్ కు విన్నతిపత్రాన్ని అందజేశారు.

# డ్రగ్స్ పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

**యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోండి**

**ఉత్తమ ఫలితాలు సాధించండి**

**ఏ ఎస్ ఆర్ కళాశాల ప్రిన్సిపల్ గోవిందరావు**




ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 11:

సమాజాన్ని డ్రగ్స్ మహమ్మారి పట్టిపీడిస్తుందని, వీటి పట్ల విద్యార్థులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఏ ఎస్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆర్ గోవిందరావు, ముస్తఫా నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ రమేష్ లు అన్నారు. బుధవారం కళాశాలలో టెలి మానస్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి మానసిక ఒత్తిడలకు గురికాకుండా పరీక్షలకు సిద్ధం కావాలని అన్నారు. ఆరోగ్యపరంగా గాని మానసికపరంగా గాని ఏమైనా సమస్యలు ఉంటే సంప్రదించాలన్నారు. ఎవరైనా డ్రగ్స్ కు అలవాటు పడితే %ఐశ్రీవ పీూచీూ% టోల్ ఫ్రీ 14416 నెంబర్ కు కాల్ చేయాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ గోవిందరావు మాట్లాడుతూ విద్యార్థులు విద్య పై దృష్టి సారించి పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. 90 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రకారంగా చదువుకున్నట్లయితే పరీక్షలలో మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్నప్పటికీ స్టూడెంట్ కౌన్సిలర్ భరత్ కుమార్ ,లావణ్య లెక్చర్లను సంప్రదించాలని అన్నారు ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేషన్ డాక్టర్ సుబ్రహ్మణ్యం కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల నుంచి వినతులను స్వీకరించిన మాజీ ఎమ్మెల్సీ



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ రాంనగర్ లోని కొండా దంపతుల క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ప్రజల నుంచి విజ్ఞప్తులను వినతులను స్వీకరిస్తు ప్రజల సమస్యలను సావధానంగా వింటూ సంబంధిత శాఖల అధికారులతో అప్పటికప్పుడే ఫోన్ లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. దీర్ఘకాలంగా వేచి చూస్తున్న తమ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడంతో ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలకు ఎల్లవేళలా కొండా దంపతులు అందుబాటులో ఉంటారని ఏ సమస్యలున్నా ప్రజలు ఎలాంటి పైరవీలు చేయకుండా నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చునని కార్యకర్త లకు నాయకులకు ఏ ఆపద వచ్చిన కొండా దంపతులు కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు ప్రజలకు మరోసారి స్పష్టం చేశారు.

# షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ అమలు చేయాలి

**తహశీల్దార్‌కి వినతపత్రం అందజేసిన సీపీఎం నాయకులు**

**మండల వ్యవసాయ అధికారి టి.వేణు కి రైతు భరోసా ఇవ్వాలని వినతిపత్రం అందజేసిన రైతు సంఘం నాయకులు**

**యాసంగి సాగుకు రైతు భరోసా ఇవ్వాలి సీపీఎం నాయకులు**

**రూ.2 లక్షలు ఉన్న రైతులకు రుణమాఫీ పూర్తిగా చేయాలి రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా**



ముదిగొండ నీలగిరి వార్త డిసెంబర్ 11

యాసంగి సాగుకు రైతు భరోసా ఇవ్వాలని రూ 2 లక్షలు ఉన్న రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వాసిరెడ్డి వరప్రసాద్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ,రైతుల పట్ల తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ముదిగొండ తహశీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం,ప్రజా ప్రభుత్వం పేరుతో ప్రజావ్యతిరేక పాలన కొనసాగిస్తుందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడాది పాలనలో ఏ గ్యారెంటీని అమలు చేయకుండా మాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఆయన అగ్రహం వ్యక్తం చేశారు.రేవంత్ రెడ్డి సర్కారు ఏడాది పరిపాలన ప్రజావ్యతిరేకతను మూటగట్టుకుందన్నారు. మహిళలకు రూ 2,500,నిరుద్యోగులకు ఉద్యోగాలు, కళ్యాణ లక్ష్మీ తులం బంగారం అడ్రస్ కూడా లేదని, పెన్షన్లు పెంచి ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవ్వకుండా మాటలతో గారడి చేస్తున్నారని వాసిరెడ్డి వరప్రసాద్ విమర్శించారు.రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయకుండా,రైతు భరోసా ఇవ్వని యెడల రైతుల పక్షాన ఆందోళనలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.అనంతరం తహసిల్దార్ సునీత ఎలిజిబెత్ మరియు మండల వ్యవసాయ అధికారి టి వేణులకు సమస్యలతో కూడిన వినతపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం,రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శి కందుల భాస్కరరావు,కోలేటి ఉపేందర్, నాయకులు మందరపు వెంకన్న,మంకెన దామోదర్, రాయల శ్రీనివాసరావు,వేల్పుల భద్రయ్య, పయ్యావుల పుల్లయ్య, ప్రభావతి, సామినేని రామారావు,బండి శేఖర్, కృష్ణసాగరపు సత్యం,పుచ్చకాయల రమేష్,సామినేని మంగయ్య యలమద్ది శ్రీనివాస్,గండు ఉపేందర్,దోమల వెంకయ్య, పుచ్చకాయల లక్ష్మయ్య,హరి,దమ్మల పాటి నాగయ్య, పోలూరి నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం చేరిన ప్రజా రగ్ జోల్ యాత్ర

## ఘన స్వాగతం పలికిన గిరిజన సంఘ నాయకులు



ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, డిసెంబర్ 11:

ఈనెల 8న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని టేకులపల్లిలో ప్రారంభమైన ప్రజా రగ్ జోల్ యాత్ర బుధవారం ఖమ్మం చేరింది.ఖమ్మంలో ప్రజా రగ్ జోల్ యాత్ర కు గిరిజనులు ఖానాపురంలి లో ఘనస్వాగతం పలికారు.కోలాట నృత్యాలతో, డప్పు వాయిద్యాలతో ప్రదర్శన నిర్వహించారు.ఈసందర్భంగా సేవాలాల్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు,ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుగులోతు నెహ్రూ నాయక్ లు యాత్రను ఉద్దేశించిలి మాట్లాడారు. సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా, గిరిజనులపై జరుగుతున్న భౌతిక దాడులను అరికట్టాలని, గిరిజన చట్టాలను కాల రాయాలని పాలకులు చేస్తున్న కుట్రలను మానుకోవాలని అన్నారు.యాత్ర ఖమ్మం, మహబూబాద్, వరంగల్, ములుగు, జయశంకర్‌లి భూపాలపల్లి, మంచిర్యాల,కొమరం భీం అసిఫా బాద్,ఆదిలాబాద్ జిల్లాలో 26 వరకు యాత్ర సాగుతోందని తెలిపారు.ఈ యాత్రలో గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిల్వర్ క్రౌన్ హైస్కూల్లో ఉత్సాహంగా ఫుడ్ ఫెస్టివల్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నగరంలోని 43వ డివిజన్ పరిధి రంగశాయిపేట శివారు బెస్తం చెరువు దగ్గర గల సిల్వర్ క్రౌన్ హై స్కూల్లో విద్యార్థులు మంగళవారం ఫుడ్ ఫెస్టివల్ ను ఉత్సాహంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మామునూరు ఇన్స్పెక్టర్ రమేష్ సబ్ ఇన్స్పెక్టర్లు శ్రీకాంత్, కృష్ణవేణి లు హాజరై రిబ్బన్ కట్ చేసి ఫుడ్ ఫెస్టివల్ ను ప్రారంభించారు. పాఠశాల ప్రిన్సిపల్ కూచన కవిత అతిథులతో కలిసి విద్యార్థులు ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్ ను పరిశీలించి వంటకాలను రుచి చూశారు. ఈ సందర్భంగా సిఐ రమేష్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు స్వయంగా రకరకాల వంటలు తయారు చేయడం నిజంగా అభినందించదగ్గ విషయమని తెలిపారు. అలాగే విద్యార్థులు బయటి జంక్ ఫుడ్స్ వంటి ఆహార పదార్థాలు తినకుండా ఇంటి వద్ద తయారుచేసిన పోషక ఆహారాన్ని తినాలని సూచించారు. ప్రిన్సిపల్ కూచన కవిత మాట్లాడుతూ సుమారు 90 రకాల వంటకాలు విద్యార్థిని విద్యార్థులు స్వయంగా తయారుచేసి ప్రదర్శించినట్లు తెలిపారు. ఆధునిక మరియు సాంప్రదాయక వంటకాలతో విద్యార్థులు తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. ఫుడ్ ఫెస్టివల్ లో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ వడిచర్ల ప్రసాద్, ప్రిన్సిపల్ కూచన కవిత ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కూచన కవిత, డైరెక్టర్ వడిచర్ల ప్రసాద్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆటో, రిక్షా కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరాల ఏర్పాటు

## జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. బి. కళావతి బాయి

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్11:

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశాల మేరకు జిల్లా లో గల ఆటో, రిక్షా కార్మికులకు నేడు, రేపు రెండు రోజులు (గురు,శుక్రవారాల్లో) (3) ప్రత్యేక వైద్య శిబిరాలను ఖమ్మం నగరంలో ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆటో, రిక్షా కార్మికులకు ప్రత్యేకంగా శ్రీ భక్తరామదాసు కళాక్షేత్రం, నయాబజార్ హైస్కూల్ గ్రౌండ్, స్థానిక ఆర్టీవో కార్యాలయం, గట్టయ్య సెంటర్ నందు వీటిని ఏర్పాటుచేసినట్లు జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి అన్నారు. ప్రత్యేక వైద్య శిబిరాల్లో స్పెషలిస్ట్ డాక్టర్లు వైద్య సేవలు అందిస్తారని, జిల్లాలో గల ఆటో డ్రైవర్లు, రిక్షా కార్మికులు, వారి కుటుంబ సభ్యులతో హాజరై వారి ఆరోగ్య స్థితిగతులు తెలుసుకొని తగిన పరీక్షలు, చికిత్సలు చేయించుకోవాలని, వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.